RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 246, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 11 - డిసెంబర్ - 2025, వెల రూ.5/-

# అదే నా పాలసీ డాక్యుమెంట్..
# అదే ప్రజలతో నా ఒప్పందం

## విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణబాల్యంలో పేదరికం, అంటరానితనాన్ని చూశా..

- ★ఎడ్యుకేషన్, ఇరిగేషన్, ఇన్‌ఫర్మేషన్ తమ ప్రాధాన్యతలన్న ముఖ్యమంత్రి
- ★సమ్మిట్ ద్వారా తెలంగాణ ఆశయాలకు వేదికను నిర్మించాం
- ★భట్టి'గ్లోబల్ సినీ హబ్' సాధనకు సహకరిస్తాం
- ★సినీ నటుడు చిరంజీవిమానవ మేధస్సును యంత్రాలు రిప్లేస్ చేయలేవు
- ★ఆనంద్ మహీంద్రాతెలంగాణ అన్‌బీటబుల్
- ★ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరితెలంగాణ గాథ ఆదర్శం కావాలి



హైదరాబాద్: 'నా బాల్యంలో పేదరికం, అంటరానితనాన్ని స్వయంగా చూశా. సమస్య ఏమిటో తెలుసు. నేను రైతుబిడ్డను. నాకు పేదరికం తెలుసు. కొందరు నేతలకు పేదరికం విహారయాత్ర లాంటిది. పేదలు ఎలా ఉంటారో చూడటానికి హైదరాబాద్ నుంచి మెర్సిడెజ్ బెంజ్ కారులో చిన్న గ్రామాలకు వెళ్తారు. అంటరానితనం ఉన్నచోట నుంచి.. ఆలయాల్లో కొందరిని రానీయని చోటు నుంచి వచ్చాను. పేదలు, నిరక్షరాస్యులు, నిరుద్యోగులు ఏం కోరుకుంటారో అన్ని తెలుసు. మిగతా..2లో

# మోదీ, రాహుల్ గాంధీ మధ్య
# 88 నిమిషాల భేటీ

- సిఐసి, ఇతర కమిషనర్ల నియామకాలపై ప్రధానంగా చర్చ
- ప్రభుత్వ ప్రతిపాదనలన్నింటికీ అభ్యంతరం తెలిపిన రాహుల్
- సమావేశాల్లో పాల్గొన్న అమిత్ షా



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య ఈరోజు జరిగిన సమావేశం పార్లమెంట్ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేపింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా జరిగిన ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల మిగతా..2లో



## 'ఓయూకు రావాలంటే ధైర్యం కాదు..
# అభిమానం? ఉండాలి'

### నాకు విదేశీ భాష రాకపోవచ్చు.. కానీ చదువు లేకపోవడం వెనుకబాటుతనం

### రూ. 1000 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీని

సాక్షి,హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీకి రావాలంటే ధైర్యం కాదు.. అభిమానం ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా వినిపించిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తున్నానని అంటే ఎందుకంత ధైర్యం చేస్తున్నావని నన్ను కొంతమంది అడిగారు. ఉస్మానియా యూనివర్సిటీకి రావాలంటే కావాల్సింది ధైర్యం కాదు.. అభిమానం. గుండెల నిండా అభిమానాన్ని నింపుకుని యూనివర్సిటీకి అభివృద్ధికి బాటలు వేసేందుకు ఇక్కడికి వచ్చా.. ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో మిగతా..2లో


2లో

## ఆ హామీని పూర్తిగా
# విస్మరించారు

- సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు
- 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించారని ఆరోపణ
- యువత ఆకాంక్షలకు ఓయూ గడ్డపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్


2లో

## నా శాఖలో 10 వేల
# ప్రమోషన్లు ఇచ్చాం

- ఉద్యోగులతో పవన్ కల్యాణ్ మాటామంతీ
- టీటీడీలో అవినీతిని బయటకు తీస్తామన్న డిప్యూటీ సీఎం
- జీతాలు ఆలస్యం చేస్తున్న సర్పంచ్‌లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక


## చిన్నస్వామి స్టేడియంలో
# ఐపీఎల్ మ్యాచ్ లు...

- నేడు తేల్చనున్న కర్ణాటక ప్రభుత్వం
- చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లపై రేపు కేబినెట్ నిర్ణయం
- కేఎస్‌సీఏ నూతన అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్‌తో డీకే శివకుమార్ భేటీ
- ప్రేక్షకుల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన ప్రభుత్వం
- బెంగళూరు నుంచి మ్యాచ్‌లు తరలించే ప్రసక్తే లేదన్న ఉప ముఖ్యమంత్రి



బెంగళూరు: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. గురువారం (డిసెంబర్ 11) జరగనున్న కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు డీకే శివకుమార్ తెలిపారు. మిగతా..2లో

## తిరుమల పరకామణి చోరీ
## కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు


2లో

కేసు దర్యాప్తునకు సీఐడీ, ఏసీబీకి గ్రీన్ సిగ్నల్

నిందితుడి ఆస్తులు, లోక్ అదాలత్ రాజీపై విచారణకు ఆదేశం

# అధికారులూ.. ఆలోచనా
# విధానం మార్చుకోండి

## అధికారుల్లో ప్రతికూల ఆలోచనలు వీడాలన్న సీఎం చంద్రబాబు

- పనితీరుతో పాటు ప్రవర్తన కూడా ముఖ్యమని వ్యాఖ్య
- జనవరి 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లో ఉండాలన్న ముఖ్యమంత్రి
- రెవెన్యూ, దేవాదాయ శాఖల పనితీరు మెరుగుపడాలని సూచన





అమరావతి: ప్రభుత్వ అధికారులు ప్రతికూల ఆలోచనలను వీడి, సానుకూల ద ృక్పథంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పని, ఫలితమే కాకుండా ప్రజలతో వ్యవహరించే శైలి కూడా ముఖ్యమని ఆయన హితవు పలికారు. బుధవారం అమరావతిలో శాఖాధిపతులు (హెచ్‌ఓడీలు), కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ఏదైనా ఆదేశం జారీ చేసినప్పుడు కొందరు అధికారులు దానిని ఎలా అమలు చేయకూడదు అనే కోణంలో ఆలోచిస్తున్నారని, ఈ పద్ధతి మారాలని చంద్రబాబు అన్నారు. "ప్రభుత్వంలో ఏ స్థాయి మిగతా..2లో


2లో

# స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...

## సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

- తెలంగాణ స్టార్టప్‌ల కోసం రూ.1000 కోట్ల నిధి ఏర్పాటు
- హైదరాబాద్ టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం
- రాష్ట్రంలో 100 యూనికార్న్ కంపెనీలు రావాలన్నదే లక్ష్యమన్న సీఎం రేవంత్
- స్టార్టప్‌లకు అండగా తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్త ప్రణాళిక
- ప్రొడక్ట్ ఆధారిత స్టార్టప్‌లపై ద ృష్టి పెట్టాలని సీఎం సూచన

# మీ మతంలో జరిగితే ఇలాగే స్పందిస్తారా?

## జగన్‌పై పవన్ కల్యాణ్ ఫైర్

- పరకామణి చోరీ చిన్నదన్న జగన్ వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ ఫైర్
- వైసీపీ హయాంలో తిరుమలలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపణ
- హిందువులు మెజారిటీ వర్గం అనడం ఒక భ్రమ అని పవన్ వ్యాఖ్య
- అన్ని మతాలకూ చట్టం సమానంగా వర్తించాలని స్పష్టీకరణ



అమరావతి: తిరుమల పరకామణిలో జరిగిన చోరీని చిన్న దొంగతనం అని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఇదే ఘటన మీ మతంలో జరిగి ఉంటే మీరు ఇలాగే స్పందించేవారా?" అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. మిగతా..2లో

## క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు..
## ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు


2లో

బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో లక్ష కోట్లకు పైగా అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు

'మీ డబ్బు మీ హక్కు' పేరుతో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమం

రెండు నెలల్లోనే రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు కేంద్రం వెల్లడి

## 2030 నాటికి ప్రపంచంలోనే నంబర్ 1..
## భారత డెవలపర్లపై సత్య నాదెళ్ల ప్రశంసలు



2లో

- భారత్‌లో 17.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్న మైక్రోసాఫ్ట్
- ఆసియాలోనే ఇదే తమ అతిపెద్ద పెట్టుబడి అన్న సత్య నాదెళ్ల
- 2030 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద డెవలపర్ కమ్యూనిటీగా భారత్ అవతరిస్తుందని జోస్యం

# అదే నా పాలసీ డాక్యుమెంట్..అదే ప్రజలతో నా ఒప్పందం

పేదరికం, నిరక్షరాస్యత, అంటరానితనం నిర్మూలనే నా లక్ష్యం. అదే నా పాలసీ డాక్యుమెంట్. అదే ప్రజలతో నా ఒప్పందం. ఇది నా రాష్ట్రానికి, యువతకు మార్గదర్శకంగా మారుతుంది' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.భారత్ ఫ్యూచర్ సిటీలో మంగళవారం రాత్రి నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్2025 ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047ను రేవంత్ ఆవిష్కరించారు. 'నేను ప్రభుత్వ పాఠశాలలో, తెలుగు మాధ్యమంలో చదివాను. కార్పొరేట్ బడిలో ఇంగ్లిష్ మీడియంలో కాదు. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలతో వ్యక్తిగత సంబంధాలున్నాయి. నాకు రాజకీయ నేపథ్యం లేదు. పేద కుటుంబం నుంచి వచ్చా. 2006లో జెడ్పీ సభ్యుడిగా ఎంపికై ఆ తర్వాత ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అయిన. 17 ఏళ్లకు సీఎం అయిన' అని గుర్తు చేసుకున్నారు. పేదలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పారు. విజన్ డాక్యుమెంట్2047 తయారీలో సహకరించిన ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు, నీతి ఆయోగ్, సూచనలు ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.అందుకే విజన్ డాక్యుమెంట్.. 'తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చైతన్యం ఉంది. జల్ జమీన్ జంగల్ అని కుమ్రం భీమ్ పోరాడితే.. సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి, విముక్తి కోసం వేలాది మంది పోరాడి నేలకొరిగారు. ఆ స్ఫూర్తితోనే మన తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను సోనియా, మన్మోహన్ నెరవేర్చినా, ప్రపంచంలోనే అద్భుత ప్రగతి సాధించేందుకు అవసరమైన సామర్థ్యాలు మనకున్నా గతంలో సాధించలేకపోయాం. నేడు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ప్రజలు నిరీక్షిస్తున్నారు. వాటిని అందించాలనే తెలంగాణ విజన్2047 డాక్యుమెంట్‌ను తెచ్చాం.దేశం 2047లో 100 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని జరుపుకోనుండగా, ఆలోగా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని ప్రధాని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. అప్పటికి రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెంది వికసిత్ భారత్ లక్ష్య సాధనతో ముందుండాలని నిర్ణయం తీసుకున్నాం. దేశ జనాభాలో 2.9 శాతం వాటా కలిగి ఉన్న మన రాష్ట్రం దేశ జీడీపీలో 5 శాతం వాటాను కలిగి ఉంది. 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదిగి దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడానికి విజన్ డాక్యుమెంట్ తెచ్చాం' అని సీఎం రేవంత్ అన్నారు. లక్ష్యాలు ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్..'విజన్ డాక్యుమెంట్ నాలుగు గోడల మధ్య తయారు చేసిన కాగితం కాదు. నాలుగు కోట్ల మంది ప్రజలు, ప్రపంచంలోని మేధావులతో చర్చించి, ఆర్థికవేత్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులను భాగస్వాములను చేసి రూపొందించిన విధాన పత్రం. నెహ్రూ దేశ తొలి ప్రధానిగా బాధ్యతల స్వీకరణకు ముందు గాంధీని కలిసి సలహా కోరగా, పాలనాపర నిర్ణయం తీసుకునే సమయంలో పేదలు, నిస్సహాయులకు ఎలా సహాయం చేయగలవో ఆలోచించాలని సలహా ఇచ్చారు. ఆ సూచనలతో నిరక్షరాస్యత నిర్మూలనకు విద్య, ఆకలి నిర్మూలనకు ఇరిగేషన్ అని విధాన నిర్ణయాన్ని తీసుకున్నారు. అందులో భాగంగా అనేక వర్సిటీలు, ప్రాజెక్టులను నిర్మించారు. దేశంలో బాక్రనంగల్, రాష్ట్రంలో ఎస్సారెస్పీ వంటివి నెహ్రూ కాలంలోనే ప్రారంభించారు.మా ప్రభుత్వం విద్య, ఇరిగేషన్‌తోపాటు కమ్యూనికేషన్‌ను ముందుకు తీసుకుపోవాలని నిర్ణయించింది. ఐటీ, రోడ్లు, పోర్టుల ద్వారా ప్రపంచంతో కమ్యూనికేట్ కావాలని నిర్ణయించాం. మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నాం. చైనా, జపాన్, జర్మనీ, సింగపూర్ నాకు ఆదర్శం. వాటితో పోటీపడతా. వారిని ఆదర్శంగా తీసుకుని నా రాష్ట్రాన్ని అభివృద్ధిచేస్తా. సంక్షేమ పథకాలు అమలు చేస్తా' అని రేవంత్ చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ప్రజల సగటు వయస్సు 32 ఏళ్లు కాగా నెహ్రూ విజన్ కారణంగా ఇప్పుడు 73 ఏళ్లకు పెరిగిందన్నారు. వందేళ్ల సగటు ఆయుష్షును సాధించాలని అనుకుంటున్నామన్నారు. నిరుపేదలకు, మారుమూల ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందిస్తామన్నారు. '11 ఏళ్ల వయస్సులో పెద్ద ప్రమాదానికి గురైతే నా తల్లిదండ్రులు నన్ను గ్రామం నుంచి నిజాం నిర్మించిన ఉస్మానియా ఆస్పత్రికి తీసుకొచ్చారు. పేదరికాన్ని నిర్మూలించాలని, విద్యను అందించాలని, ఉద్యోగాలు యువతకు ఇవ్వాలని, పౌరులకు మంచి వైద్య సేవలు అందించాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు. కుల నిర్మూలనకే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్'కుల నిర్మూలనకు పనిచేయాల్సిన ప్రభుత్వాలే ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ, బీసీ హాస్టళ్లను వేర్వేరుగా నిర్వహిస్తున్నాయి. నేను సీఎం అయిన వెంటనే వాటిని ఒకేచోట తేవాలని ఆదేశించా. అందులోభాగంగానే 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నా. ఒక్కొక్కటి రూ.200 కోట్లతో 100 ఎకరాల్లో నిర్మిస్తున్నాం. కులవివక్ష నిర్మూలనకు, సమానత్వం వచ్చే వరకు సంక్షేమంపై పెట్టుబడి అవసరం. విద్యపై ఖర్చు భవిష్యత్తుపై పెట్టుబడే. మన యువత చదువుకుని దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా చేసి కొరియాతో పోటీపడబోతున్నాం. సోనియా గాంధీ తెచ్చిన విద్యా హక్కు చట్టం ఉన్నా నాణ్యమైన విద్య అందడం లేదు. యువతలో నైపుణ్యం లేదు. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ తెచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్నా ఒలింపిక్స్‌లో ఒక్క బంగారు పతకం గెలవలేకపోతున్నాం. దీనికోసమే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తెస్తున్నా. నా నిరుపేదల కోసం ఇదే నా విధానం' అని సీఎం ప్రకటించారు.

## 'ఓయూకు రావాలంటే ధైర్యం కాదు.. అభిమానం? ఉండాలి'

మొదటి పేజి తరువాయి

ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఇక్కడికి వచ్చా. తెలంగాణ గడ్డకు ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఆ చైతన్యం, పౌరుషానికి చదువుతో పనిలేదు. ఆధిపత్యం చెలాయించాలని చూసిన ప్రతీసారి తెలంగాణలో తిరుగుబాటు మొదలైంది. కొమురం భీమ్ నుంచి సాయుధ రైతాంగ పోరాటం, తెలంగాణ ఉద్యమం వరకు ఆధిపత్యంపై పోరాటం కొనసాగింది. మన సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే తెలంగాణ సాధనతోనే. జరుగుతుందని ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నడుం బిగించారు. పీవీ నర్సింహా రావు, జైపాల్ రెడ్డి, జార్జ్ రెడ్డి, గద్దర్ లాంటి గొప్ప వ్యక్తులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది. మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ ముందు భాగాన నిలిచింది.

నాకు విదేశీ భాష రాకపోవచ్చు.. కానీ

తెలంగాణ వస్తే మా తమ్ముల్లు ఎవరి ఆస్తులు అడగలేదు, ఫామ్ హౌస్ అడగలేదు. మా తమ్ముల్లు స్వేఛ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మాత్రమే అడిగారుప్రజా ప్రభుత్వంలో స్వేఛ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందిస్తున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడని అంటున్నారు. అవును.. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా.. నాకు విదేశీ భాష రాకపోవచ్చు.. కానీ నాకు పేదవాడి మనసు చదవడం వచ్చు.. పేదలకు సంక్షేమం అందేలా పరిపాలన చేయడం వచ్చు. పేదలకు, నిస్సహాయులకు సహాయం అందించడమే ప్రభుత్వ ఉద్దేశం. బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రిగా మీ ముందు నిలబడ్డా. చరిత్ర గుర్తుంచుకునేలా పరిపాలన ఉండాలన్నదే నా ఆకాంక్ష. రెండేళ్లల్లో మీరేం చేశారని కొందరు అడుగుతున్నారు జయ జయహే తెలంగాణ గీతాన్ని తొక్కిపెడితే రాష్ట్ర గీతంగా గుర్తించాం. పదేళ్లు తెలంగాణ తల్లి ఎట్లుంటదో అధికారికంగా గుర్తించలేదు. బహుజనుల తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకుని జాతికి అంకితం చేసుకున్నాం. ఎస్సీ వర్గీకరణ చేసి అమలు చేసి సామాజిక న్యాయం చేశాం. బీసీల లెక్క తేల్చేందుకు కులగణన చేశాం. కేంద్ర ప్రభుత్వం జనగణనతో కులగణన చేపట్టే పరిస్థితులు కల్పించాం. ప్రభుత్వం దగ్గర పంచడానికి భూములు లేవు.. ఉన్నది ఉన్నట్టు చెబితే మమ్మల్ని విమర్శిస్తున్నారు

చదువు లేకపోవడం వెనుకబాటుతనం

భూమి లేకపోవడం పేదరికం కావచ్చు .. కానీ చదువు లేకపోవడం వెనుకబాటుతనం. విద్య ఒక్కటే వెనకబాటుతనం లేకుండా చేయగలుగుతుంది.ఇప్పుడు విద్య అందుబాటులో ఉంది.. కానీ నాణ్యమైన విద్య కావాలి. అందుకే అందరికీ నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం సంకల్పించింది. విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుంది.. జీవితాల్లో వెలుగులు నింపుతుంది. కులవివక్షను రూపి కులం అడ్డుగోడలను తొలగించేందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. యువత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం.ఆనంద్ మహీంద్రా చైర్ పర్సన్ గా, గొప్ప వ్యక్తులను డైరెక్టర్లుగా నియమించి మీకు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశాం.

రూ. 1000 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీని

2036 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నాం. గొప్ప గొప్ప వ్యక్తులను బోర్డ్ డైరెక్టర్లుగా నియమించి మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ప్రణాళికలు వేస్తున్నాం. డబ్బులు ఉన్నవాళ్లు అంతర్జాతీయ యూనివర్సిటీల్లో చదువుకుంటారు. పేదలకు ఏదైనా చేయాలనేదే నా తపన. అందుకే రూ. 1000 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని సంకల్పించాం. తెలంగాణకు పట్టిన చీడ, పీడను ఎలా వదిలించాలో నాకు బాగా తెలుసు. ఇంగ్లీషు భాష ఒక కమ్యూనికేషన్ మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. మనకు నాలెడ్జ్, కమిట్ మెంట్ ఉంటే ఏదైనా సాధించవచ్చు.యూనివర్సిటీలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ భర్తీకి కమిటీ వేశాం. ఇందులో ఎలాంటి పొలిటికల్ ఆబ్లిగేషన్ లేదు. పిల్లల భవిష్యత్‌ను చెడగొట్టే అధికారం ఎవరికీ లేదు. ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణకు గుండెకాయ. పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే కమిట్ మెంట్ ఉన్న వారిని నియమించుకొండి. విద్యార్థులు రాజకీయ పార్టీల ఉచ్చులో పడకండి. నిబద్ధతతో నిరంతరం కష్టపడండి.. తప్పకుండా ఫలితం వస్తుంది.మీరంతా డాక్టర్లు లాయర్లు, ఉన్నతాధికారులు కావాలి. యూనివర్సిటీ నుంచి నాయకులై రాష్టాన్ని పరిపాలించాలని కోరుకుంటున్నానని' ఆకాంక్షించారు

## 2030 నాటికి ప్రపంచంలోనే నంబర్ 1..
## భారత డెవలపర్లపై సత్య నాదెళ్ల ప్రశంసలు

ఢిల్లీ: ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. రానున్న నాలుగేళ్లలో దేశంలో 17.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈవో సత్య నాదెళ్ల తెలిపారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడి ఇదే కావడం విశేషం. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో సత్య నాదెళ్ల మాట్లాడుతూ... 2030 నాటికి 5.75 కోట్ల మంది డెవలపర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద డెవలపర్ కమ్యూనిటీగా భారత్ అవతరించనుందని జోస్యం చెప్పారు. నూతన తరం కృత్రిమ మేధ (ఏఐ) ఆవిష్కరణలలో భారతదేశం నాయకత్వ పాత్ర పోషిస్తోందని ఆయన ప్రశంసించారు. "భారతీయ డెవలపర్లు ఇప్పటికే గిట్‌హబ్, అజూర్, మా కొత్త ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించి అధునాతన ప్రాజెక్టులపై పనిచేస్తున్నారు" అని ఆయన వివరించారు. ఏఐ అప్లికేషన్లను నిర్మించేందుకు యాప్‌బిల్డర్, కోపైలట్ స్టూడియో, ఫౌండ్రీ వంటి కొత్త సాధనాలను అందుబాటులోకి తెస్తున్నట్లు నాదెళ్ల తెలిపారు. ఇకపై ఒకే ఏఐ మోడల్‌పై కాకుండా డెవలపర్లు తమకు నచ్చిన మోడల్‌ను ఎంచుకుని, దానిని విశ్వాసంతో ఉపయోగించేలా ఒక విస్తృత వ్యవస్థను నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకటనకు ముందు సత్య నాదెళ్ల ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. భారత్ ఏఐ అవకాశాలపై ప్రధానితో చర్చ స్ఫూర్తిదాయకంగా సాగిందని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తెలిపారు. దేశ ఏఐ భవిష్యత్తుకు మద్దతుగా, అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలను నిర్మించేందుకే ఈ భారీ పెట్టుబడి పెడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## క్లెయిమ్ చేయని డిపాజిట్లు రూ.1 లక్ష కోట్లు..
## ప్రధాని మోదీ కీలక పోస్ట్.. మీ డబ్బు మీకేనంటూ పిలుపు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా బ్యాంకులు, బీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ల వంటి ఆర్థిక సంస్థల్లో ఎవరూ క్లెయిమ్ చేయని డబ్బు భారీగా పేరుకుపోయింది. ఈ మొత్తం రూ.1 లక్ష కోట్లు దాటినట్లు స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సంబంధిత హక్కుదారులకు వారి డబ్బును తిరిగి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'మీ డబ్బు మీ హక్కు' (యువర్ మనీ, యువర్ రైట్) కార్యక్రమాన్ని ముమ్మరం చేసింది. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్స్, లింక్డిన్ వేదికగా ప్రధాని మోదీ ఓ పోస్ట్ చేశారు. ప్రజలు మర్చిపోయిన లేదా క్లెయిమ్ చేయని డబ్బును తిరిగి పొందేందుకు ఇది మంచి అవకాశమని సూచించారు. దేశంలోని బ్యాంకుల్లో రూ. 78 వేల కోట్లు, బీమా కంపెనీల్లో రూ. 14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్లలో రూ. 3 వేల కోట్లు, డివిడెండ్ల రూపంలో మరో రూ. 9 వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని ఆయన తన పోస్టులో వివరించారు. గతేడాది ప్రారంభమైన ఈ కార్యక్రమం అమలు తీరుపై కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రత్యేక శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి రూ. 2,000 కోట్లు తిరిగి చెల్లించినట్లు తెలిపారు. ప్రజలకు వారి ప్రాంతీయ భాషల్లోనే అవగాహన కల్పిస్తున్నామని, సందేహాలను నివృత్తి చేస్తున్నామని చెప్పారు. పాత బ్యాంకు ఖాతాలు, ఇన్సూరెన్స్ పాలసీలు, షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్లలో తమకు తెలియని డబ్బులు ఏమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు ప్రజలకు పలు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆర్‌బీఐ తీసుకొచ్చిన 'ఉద్గమ్' పోర్టల్ ద్వారా కూడా సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు.

## స్టార్టప్‌లకు రూ.1000 కోట్లు...

హైదరాబాద్: తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని టీ-హబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్టార్టప్‌ల వృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు. ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత దృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి.

## తిరుమల పరకామణి చోరీ
## కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో జరిగిన నగదు చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును లోతుగా దర్యాప్తు చేసేందుకు సీఐడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేఛనిస్తూ కీలక ఉత్తర్వులు ఇచ్చింది. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సీఐడీ, ఏసీబీ డైరెక్టర్ జనరల్స్‌కు (డీజీలకు) వెసులుబాటు కల్పించింది. ఈ కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులపై విచారణ కొనసాగించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో ఈ కేసు లోక్ అదాలత్‌లో రాజీ కావడంపై కూడా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. కేసు విచారణను మరింత వేగవంతం చేసేందుకు, సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం సూచించింది. ఇది దర్యాప్తును మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడింది. అదేవిధంగా, ఈ కేసుకు సంబంధించి అప్పట్లో టీటీడీ ఏవీఎస్వోగా పనిచేసిన వై. సతీశ్ కుమార్ పోస్టుమార్టం నివేదికను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీ అధికారులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## నా శాఖలో 10 వేల ప్రమోషన్లు ఇచ్చాం

అమరావతి: గత ప్రభుత్వ హయాంలో బదిలీలు, పదోన్నతులకు రేట్ కార్డ్ పెట్టి వ్యాపారం చేశారని, తమ ప్రభుత్వంలో మాత్రం పారదర్శకంగా అర్హతకే ప్రాధాన్యత ఇచ్చామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో నిర్వహించిన 'మాటామంతీ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా తన శాఖలో పెండింగ్‌లో ఉన్న 10 వేల పదోన్నతులను పూర్తి చేశామని ఆయన వెల్లడించారు. పల్లెలే దేశానికి వెన్నెముక అనే నమ్మకంతోనే పంచాయతీరాజ్ శాఖను తాను తీసుకున్నానని పవన్ తెలిపారు. తన తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగేనని, ప్రమోషన్ కోసం ఒక కుటుంబం ఎలా ఎదురుచూస్తుందో తనకు తెలుసని గుర్తుచేసుకున్నారు. అందుకే బాధ్యతలు చేపట్టగానే పదోన్నతులపై దృష్టి సారించానన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సు చేసినా అర్హత, అనుభవం, పనితీరు ఆధారంగానే ప్రమోషన్లు ఇచ్చామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొందరు ఉద్యోగులు తమ సమస్యలను పవన్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు, బిల్లులు ఆలస్యమవుతున్నాయని వాపోయారు. దీనిపై తీవ్రంగా స్పందించిన పవన్ కల్యాణ్, నిర్లక్ష్యంగా వ్యవహరించే సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల జీతాలు ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారిపై ఎవరు దాడులు చేసినా కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తామన్నారు. పవిత్రమైన లడ్డూ ప్రసాదం, పరకామణి వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడిన వారిని చట్టంతో పాటు దేవుడు కూడా శిక్షిస్తాడని వ్యాఖ్యానించారు.

## ఆ హామీని పూర్తిగా విస్మరించారు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ విషయంలో యువతను మోసం చేసిందని ఆమె ఆరోపించారు. "జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ హామీని పూర్తిగా విస్మరించారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాట ఏమైంది?" అని కవిత నిలదీశారు. ఇప్పటివరకు ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో, ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరగనున్న 'రైజింగ్ తెలంగాణ' కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. "పోరాటాల పురిటిగడ్డ అయిన ఓయూలో అడుగుపెడుతున్న మీరు, మీ వంచనతో ఆందోళనలో ఉన్న నిరుద్యోగ బిడ్డలకు ఏం సమాధానం చెబుతారు?" అని ఆమె ప్రశ్నించారు. "ఉత్తుత్తి మాటలు, జాబ్‌లెస్ క్యాలెండర్లకు కాలం చెల్లింది. రైజింగ్ పేరుతో అబద్ధాలు చెప్పడం కాదు, యువత ఆకాంక్షలపై ఓయూ గడ్డ మీదనే స్పష్టత ఇవ్వాలి" అని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు యువత పక్షాన పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు.

## అధికారులూ.. ఆలోచనా విధానం మార్చుకోండి

మొదటి పేజి తరువాయి

"ప్రభుత్వంలో ఏ స్థాయి అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి" అని ఆయన సూచించారు. ముఖ్యంగా దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో తెచ్చిన మార్పులు, దేవాదాయ శాఖ పరిధిలోని ప్రతి ఆలయంలోనూ కనిపించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం చేసేందుకు, జనవరి 15వ తేదీ నాటికి అన్ని శాఖల సేవలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లో అన్ని విభాగాలు ప్రజల్లో 80 శాతానికి పైగా సంతృప్తి స్థాయిని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. "ప్రజలు సంతృప్తిగా లేకపోతే మనం బంగారం ఇచ్చినా ప్రయోజనం ఉండదు. మంత్రులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే మూడు నెలల్లోనే విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## మోదీ, రాహుల్ గాంధీ మధ్య
## 88 నిమిషాల భేటీ

మొదటి పేజి తరువాయి

ఈ భేటీ ఏకంగా 88 నిమిషాల పాటు కొనసాగడం ఊహాగానాలకు తావిచ్చింది. వాస్తవానికి, ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ) నియామకంపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది ఇంత సుదీర్ఘంగా సాగుతుందని ఎవరూ ఊహించలేదు. నిబంధనల ప్రకారం, సమాచార కమిషన్, ఎన్నికల కమిషన్, విజిలెన్స్ విభాగాల్లో కీలక నియామకాలపై ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన ఒక కేంద్ర మంత్రి కలిసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని కార్యాలయానికి రాహుల్ చేరుకోగా... 1.07 గంటలకు భేటీ ప్రారంభమైంది. అయితే, సమయం గడిచేకొద్దీ సమావేశం అజెండాపై ఎంపీల్లో చర్చ మొదలైంది. అనంతరం, ఈ భేటీలో కేవలం సీఐసీ నియామకం గురించే కాకుండా, మరో 8 మంది సమాచార కమిషనర్లు, ఒక విజిలెన్స్ కమిషనర్ నియామకాలపై కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. అయితే, ఈ నియామకాలన్నింటికీ రాహుల్ గాంధీ తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారని, దానిని లిఖితపూర్వకంగా కూడా సమర్పించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గతంలో ఇలాంటి సమావేశాల్లో ప్రతిపక్ష నేతలు అభ్యంతరాలు తెలపడం సాధారణమే అయినా, ఈసారి భేటీ సుదీర్ఘంగా జరగడమే చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం కేంద్ర సమాచార కమిషన్‌లో సీఐసీతో సహా 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెప్టెంబర్ 13న హీరాలాల్ సమారియా పదవీ విరమణ చేసినప్పటి నుంచి సీఐసీ పదవి ఖాళీగా ఉంది. కమిషన్‌లో దాదాపు 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

## చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ లు...

మొదటి పేజి తరువాయి

బుధవారం బెలగావిలో ఆయన మీడియాతో మాట్లాడారు. అంతకుముందు,కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్, ఇతర నూతన కార్యవర్గ సభ్యులు శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా శివకుమార్ మాట్లాడుతూ, "క్రికెట్ మ్యాచ్‌లను ఆపాలన్న ఉద్దేశం మాకు లేదు. కానీ, ప్రేక్షకుల నిర్వహణ, భద్రతా చర్యలను తప్పకుండా పరిశీలించాల్సి ఉంది. జస్టిస్ మైఖేల్ డి'కున్హా కమిటీ సిఫార్సులను దశలవారీగా అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనికి వెంకటేశ్ ప్రసాద్ కూడా అంగీకరించారు" అని వివరించారు. క్రికెట్ అభిమానుల మనోభావాలను గౌరవిస్తూనే, రాష్ట్ర గౌరవానికి భంగం కలగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. "ఐపీఎల్ అయినా, మరే ఇతర మ్యాచ్ అయినా బెంగళూరు నుంచి తరలించడానికి మేం అంగీకరించం. ప్రభుత్వం, కేఎస్‌సీఏ కలిసి పనిచేయాలి. అవసరమైతే కొత్త స్టేడియాల నిర్మాణం గురించి కూడా చర్చిస్తాం" అని శివకుమార్ పేర్కొన్నారు. జవగళ్ శ్రీనాథ్, అనిల్ కుంబ్లే వంటి దిగ్గజాల మద్దతుతో ఎన్నికైన వెంకటేశ్ ప్రసాద్ బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జూన్ 4న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలిచిన సందరరేగా జరిగిన సంబరాల్లో తొక్కిసలాట జరిగి 11 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ దురేటన తర్వాత చిన్నస్వామి స్టేడియంలో ఎలాంటి మ్యాచ్‌లు జరగలేదు. నిర్వాహకులపై కేసు నమోదు కావడంతో పాటు, స్టేడియం భద్రతపై ప్రభుత్వం పూర్తిస్థాయి ఆడిట్ తప్పనిసరి చేసింది. ఈ నేపథ్యంలో నేడు ప్రభుత్వం తీసుకోబోయే నిర?యంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మీ మతంలో జరిగితే
## ఇలాగే స్పందిస్తారా?

మొదటి పేజి తరువాయి

అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన, భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమానంగా వర్తిస్తుందని ఉదాటించారు. ఇస్లాం, క్రైస్తవ మతాలకు ఒకలా.. హిందూ మతానికి మరోలా నిబంధనలు ఉండవనని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో తిరుమలలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఆ అక్రమాలన్నీ ఇప్పుడు బయటపడుతున్నాయని అన్నారు. ఇటీవల పట్టు శాలువాల పేరుతో పాలిస్టర్ వస్త్రాలు సరఫరా చేసిన కుంభకోణం వెలుగులోకి వచ్చిందని గుర్తుచేశారు. తిరుమలలో జరిగిన అన్ని అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని తెలిపారు. ఈ సందరరేగా హిందూ సమాజంపై జరుగుతున్న వివక్ష గురించి ఆయన ప్రస్తావించారు. "హిందువులు మెజారిటీ అనడం ఒక భ్రమ. కులం, మతం, భాష, ప్రాంతాల వారీగా హిందువులు విడిపోయి ఉన్నారు" అని పవన్ వ్యాఖ్యానించారు. హిందూత్వంపై విమర్శలు వస్తే సెక్యులరిజం అంటారని, అదే ఇతర మతాలపై వ్యాఖ్యలు చేస్తే ఆయా మతాల వారంతా ఏకమవుతారని అన్నారు. తమిళనాడులో ఓ న్యాయమూర్తి హిందూ సమాజ హక్కులను కాపాడేలా తీర్పు ఇస్తే, డీఎంకే ప్రభుత్వం ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడాన్ని పవన్ తప్పుబట్టారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఒక ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి, అన్ని ఆలయాలను దాని పరిధిలోకి తీసుకురావాలని ఆయన తన డిమాండ్‌ను పునరుద్ఘాటించారు.

## రాజ్యాంగాన్నే సవరించాం.. బిజినెస్ రూల్స్ మార్చలేమా?

అమరావతి: ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అవసరమైతే బిజినెస్ రూల్స్‌ను మార్చడంలో తప్పేమీ లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో ఎన్నోసార్లు రాజ్యాంగాన్నే సవరించుకున్నామని, అలాంటిది ప్రజల మేలు కోసం నిబంధనలు మార్చడానికి వెనుకాడాల్సిన అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం అమరావతిలో మంత్రులు, శాఖాధిపతులు, కార్యదర్శులతో నిర్వహించిన సదస్సులో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందరరేగా సీఎం మాట్లాడుతూ.. "ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదు, అసలు అనవసరమైన ఫైళ్లను సృష్టించే విధానానికే స్వస్తి పలకాలి. పాలనను సులభతరం చేసేందుకు అధికారులు అనవసర నిబంధనలను తొలగించాలి" అని సూచించారు. ప్రతి శాఖలో సమూల మార్పులు తీసుకురావాలని, టెక్నాలజీ, డేటాలేక్ వంటి ఆధునిక విధానాల ద్వారా పాలనను మరింత సమర్థవంతంగా అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి శాఖలోనూ తప్పనిసరిగా ఆడిటింగ్ జరగాలని చంద్రబాబు ఆదేశించారు. ఏ అధికారి, ఏ శాఖ పనితీరు ఎలా ఉందనే దానిపై ప్రభుత్వం వద్ద పూర్తి సమాచారం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు. గడిచిన 18 నెలల పాలనపై సమీక్షించుకుని, భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుందామని ఆయన అన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, నిర్దిష్టమైన విజన్‌తో అధికారులు పనిచేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## మెగాస్టార్ ను కలవడం
## నిజంగా సర్ ప్రైజ్: ఆనంద్ మహీంద్రా

హైదరాబాద్: ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా మెగాస్టార్ చిరంజీవిపై ప్రశంసల వర్షం కురిపించారు. హైదరాబాద్ పర్యటనలో తాను తొలిసారి చిరంజీవిని కలవడం ఒక మధురానుభూతి అని ఆయన పేర్కొన్నారు. చిరంజీవిలోని వినయం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'లో పాల్గొనేందుకు ఆనంద్ మహీంద్రా నగరానికి వచ్చారు. ఈ సందరరేగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయి రాష్ట్ర 'విజన్ 2047' ప్రణాళికపై చర్చించారు. ఈ పర్యటనలోనే అనూహ్యంగా మెగాస్టార్ చిరంజీవిని కలిసే అవకాశం లభించిందని ఆయన వివరించారు. ఈ భేటీపై ఆనంద్ మహీంద్రా స్పందిస్తూ.. "చిరంజీవి గారు ఒక లెజెండ్. ఆయనను కలవడం ఒక సర్ ప్రైజ్. కానీ, ఆయనలోని వినయం, సహజ సిద్ధమైన జిజ్ఞాస ఆయన్ను మరింత ఆత్మీయుడిగా మార్చాయి. ఆయనను కలవడం ఒక శక్తివంతమైన విషయాన్ని గుర్తుచేసింది. సినిమా, వ్యాపారం, విధాన రూపకల్పన.. ఇలా ఏ రంగంలోనైనా శాశ్వత విజయం సాధించాలంటే నేర్చుకోవాలనే జిజ్ఞాస, వినయంతో వినగలిగే నైజం పునాదుల వంటివి" అని పేర్కొన్నారు. ఈ మేరకు ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు. ఈ సందరరేగా ఆయన ఆసక్తికర ఫొటో కూడా పంచుకున్నారు. చిరంజీవి, ఆనంద్ ముచ్చటిస్తుండగా... మధ్యలో సీఎం రేవంత్ రెడ్డి చిరునవ్వుతో వింటూ ఉండడం ఆ ఫొటోలో చూడొచ్చు.

## మాట ఇచ్చాం...
## విద్యుత్ ఛార్జీలు పెంచం

అమరావతి: ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌ను సవరించడానికి కూడా వెనుకాడొద్దని సూచించారు. సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల ఫలితాలను విశ్లేషించి, రాబోయే త్రైమాసికాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందరరేగా సీఎం మాట్లాడుతూ... "ప్రజల పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే పరిస్థితి ఉండకూడదు, ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరాలి. ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఇకపై డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. గత పాలకుల నిర్వాకం వల్ల 'ఏపీ బ్రాండ్' దెబ్బతిందని, అభివృద్ధి ఆగిపోయి, రాష్ట్రం అప్పుల పాలైందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ విధానాలతో కేంద్రం ఏకంగా నిబంధనలనే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్ధరించాం. ఇప్పుడు రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు, భారీ పెట్టుబడులకు మైక్రోసాఫ్ట్ సంసిద్ధత వంటి పరిణామాలతో ఏపీ నాలెడ్జ్ ఎకానమీగా మారుతోందని తెలిపారు.

### విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం

ఈ సందరరేగా విద్యుత్ ఛార్జీలపై సీఎం కీలక ప్రకటన చేశారు. ప్రజలపై భారం మోపే ప్రసక్తే లేదని, విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని తేల్చిచెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.5.19 నుంచి రూ.4.92కి తగ్గించామని, రాబోయే ఐదేళ్లలో దీన్ని రూ.4కి తగ్గించడమే లక్ష్యమని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# రేపాక గ్రామంలో మంచినీటి హ్యాండ్ బోర్ కి భూమి పూజ చేసిన సర్పంచ్ నాగమణి





కూనవరం: డిసెంబర్ 10:( నేటి శుభోదయం ) మండలం లోని పెద్దార్కూరు గ్రామపంచాయతీ పరిధిలోని రేపాక గ్రామంలో మంచినీటి కోసం హ్యాండ్ బోర్డ్ సర్పంచ్ నాగమణి తో పాటు సిపిఎం బృందం చేతులమీదుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ గోదావరి వరదల సమయంలో ఫస్ట్ వార్నింగ్ లెవెల్ కి ఈ ప్రాంతంలో కరెంటు సౌకర్యం లేకపోవడం వలన ఇక్కడి ప్రజలు మంచినీరు కి తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని.ఈ హ్యాండ్ బోర్ నిర్మాణం చేయటం వలన ఇక్కడ ఆ సమస్యతీరుతుందని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడకం బోజ్జి స్థానిక వార్డు మెంబర్లు , సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,మడకం జోగయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## కొణిజర్ల, వైరా పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు
### - అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్






ఖమ్మం, నేటి శుభోదయ ::: గురువారం జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కొణిజర్ల, వైరా మండలాల గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాంతి భద్రతల దృశ్య ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి సిఐ వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.




## మొదటి విడత పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత
### - ఏసీపీ వసుంధర యాదవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. మధిర మండలం మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్ కు కేటాయించిన పోలీస్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం మధిరలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీస్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమాచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐ రమేష్, ఎస్సై లక్ష్మి భార్గవి పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు



నేటి శుభోదయ వికారాబాద్ 10 డిసెంబర్: బుధవారం బషీరాబాద్ మండల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కుల్కచర్ల మండలానికి చెందిన పటేల్ చెరువు తండా ఎస్జిటి మానస, నీటూరు ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ నసీం రెహానా లు అదేవిధంగా పెద్దేముల్ మండల్ ఎంపీపీఎస్ కు చెందిన స్కూల్ అసిస్టెంట్ అన్నపూర్ణ లకు గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అధికారులుగా నియమించడం జరిగింది. వీరు విధుల్లో బాధ్యతారహితంగా నిర్లక్ష్యం వహించి విధులకు గైర్హాజరు అయినందున జిల్లా కలెక్టర్ వీరిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు

# ఏలూరు పార్లమెంట్ అభివృద్ధి పైనే దృష్టి - ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు అభివృద్ధికి కేంద్రం సహకారం ఉంది

పెండింగ్ పనులన్నీ త్వరలోనే పూర్తి

ఏలూరు- జంగారెడ్డిగూడెం రోడ్డు, కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ పనులకు త్వరలోనే ఆమోదం

పామాయిల్ రైతులు, జ్యూట్ మిల్లు కార్మికుల సమస్య త్వరలో పరిష్కారం

తప్పిపోయిన వ్యక్తుల కేసుల దర్యాప్తు కోసం ఎం ఐబి బిల్లు

కేంద్ర రాష్ట్ర నిధులతో పాటు సిఎస్ఆర్ ఫండ్స్ తో అభివృద్ధి పరుగులు



ఏలూరు, ఢిల్లీ, డిసెంబర్, నేటి శుభోదయ ::: ఏలూరు పార్లమెంటు పరిధిలో కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న పనుల సాధనకు, కొత్త అభివృద్ధి పనుల మంజూరుకు పార్లమెంటు శీతాకాల సమావేశాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చక్కగా ఉపయోగించుకుంటున్నారు. పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటూనే సమయం దొరికినప్పుడల్లా వివిధ శాఖల మంత్రులను కలుస్తూ ఏలూరు పరిధిలోని పెండింగ్ పనులను, అర్జీలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత పదిరోజులుగా ఢిల్లీలో పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొంటూ ఏలూరు పార్లమెంట్ కు సంబంధించిన వివిధ పెండింగ్ పనులను, కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన విషయాలను వివరించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఏలూరు- జంగారెడ్డిగూడెం రోడ్డు జాతీయ రహదారిగా విస్తరించాల్సిన అవసరాన్ని గట్టిగా చెప్పినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలియజేసారు. ఈ రహదారిపై ప్రధానమంత్రి కి కూడా లేఖ రాసినట్టు, త్వరలో ప్రధాని అపాయింట్మెంట్ తీసుకుని కలిసి ఏలూరు- జంగారెడ్డిగూడెం రహదారిపై మాట్లాడానున్నట్లు ఎంపీ వెల్లడించారు. అదేవిధంగా కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ డీపీఆర్ ఆమోదించి త్వరగా పనులు మొదలు పెట్టాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష?వ్ ను కలిసి విజ్ఞప్తి చేయగా, వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ రైల్వే లైన్ పై నిర?యం తీసుకోనున్నట్లు కేంద్రమంత్రి తెలియచేసినట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో ఎక్కువగా సాగు చేస్తున్న పామాయిల్ రైతుల ప్రయోజనార్థం ముడి పామాయిల్ పై ఇంపోర్ట్ డ్యూటీని మరో 10 శాతం పెంచాల్సిందిగా కేంద్ర వాణిజ్య మంత్రిని కోరినట్లు తెలిపారు. మూతపడిన ఏలూరు, కొత్తూరులోని జ్యూట్ మిల్లు ఉద్యోగులు ఇటీవల తనని కలిసి ఈఎస్ఐ నుంచి రావాల్సిన ప్రయోజనాలు కోసం ఇచ్చిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి తీసుకెళ్లగా మంత్రికి సానుకూలంగా స్పందించారని త్వరలోనే వారి బకాయిలు విడుదల అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. లోక్ సభలో మిస్సింగ్ ఇండివిద్యువల్ల్స్ బ్యూరో బిల్లును ప్రవేశపెట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ దేశంలో ఏటా కొన్ని లక్షల మంది మహిళలు, చిన్నారులు తప్పిపోతున్నారని, ?మిస్సింగ్ అయిన బాలికలు, మహిళలను వేగంగా గుర్తించకపోతే మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్న కారణంగా ఇలా ?తప్పిపోయిన వ్యక్తులను గుర్తించేందుకు, వేగంగా దర్యాప్తు చేసేందుకు ఒక ప్రత్యేక బ్యూరో అవసరం ఎంతైనా ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకునే తెలుగుదేశం పార్టీ తరపున తాను లోక్ సభలో ప్రైవేటు బిల్లుగా మిస్సింగ్ ఇండివిద్యువల్ల్స్ బ్యూరో (ఎం ఐబి) బిల్లుని ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై పార్లమెంట్లో చర్చ గారికి బిల్లు రూపొందించడం జరిగితే దేశంలో మహిళలు చిన్నారులకు మరింత భద్రత లభిస్తుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. తాజాగా ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఓఎన్జీసీ సంస్థ నుంచి 2.5 కోట్ల నిధులు తీసుకువచ్చామని చెప్పారు. అదేవిధంగా గ్రామాలలో స్మశాన వాటికలకు స్థలం కొరత పెద్ద సమస్యగా మారిందని, ఇటీవల అనేక గ్రామాల నుంచి తనకు వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి, ఉపాధి హామీ నిధులు తీసుకువచ్చి గ్రామాలలో స్మశానవాటికల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ముందస్తుగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపిన ఎంపీ, త్వరలో వీటి పనులు మొదలు పెడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్లపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు. తాను ఢిల్లీలో ఉన్నప్పటికీ తన పార్లమెంటు పరిధిలోని ప్రజలు ఎవరైనా ఏలూరులోని తన కార్యాలయ సిబ్బందిని కలిసి తమ సమస్యలను తెలియచేయవచ్చని ఎంపీ పేర్కొన్నారు. రాష్ట్రంతో పాటు కేంద్రం నుంచి రావాల్సిన నిధులను, ప్రాజెక్టులను సాధించి ఏలూరు పార్లమెంటును అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ప్రజల మద్దతుతో ఏలూరు పార్లమెంటును నెంబర్ 1గా నిలపగలనన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు
### - అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: గురువారం జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా - అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు రఘునాధపాలెం మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాద్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు.

శాంతి భద్రతల దృశ్య

ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలోఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.




## ఎన్నికల విధులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
### – జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఐ పి ఎస్



నేటి శుభోదయ వికారాబాద్ 10 డిసెంబర్: జిల్లాలో జరగబోయే మొదటి దశ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలను పర్యవేక్షించడానికి మరియు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడడానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ గారు తెలిపారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ, పౌరులందరూ ఎటువంటి భయం లేకుండా, స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో రౌడీ షీటర్లు, సస్పెక్ట్లు, మరియు ట్రబుల్ మంగర్‌లందరినీ ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, లైసెన్స్ పొందిన తుపాకులు, ఇతర ఆయుధాలను పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేసుకునే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు, ప్రభుత్వ ఆస్తులకు, లేదా సాధారణ ప్రజలకు ఎవరైనా ఇబ్బందులు కలిగించినా, భయభ్రాంతులకు గురిచేసినా, చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. అంతేకాకుండా, ఎన్నికలలో అలజడులు సృష్టించాలనే ప్రయత్నం చేసినా, సామాజిక మాధ్యమాలలో తప్పుడు లేదా విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, అవసరమైతే షీట్ కూడా ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, పోలింగ్ బూత్‌లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్‌లు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లడం లేదా వాటితో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించడం పూర్తిగా నిషేధం అని తెలిపారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గారు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు ఎటువంటి అనుమానాలు, ఇబ్బందులు లేకుండా ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీస్ అధికారులకు సంపూర?ంగా సహకరించాలని ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా తెలిపినారు. ఎక్కడైనా అలజడులు లేదా అవాంఛనీయ సంఘటనలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వెంటనే తమ పరిధిలోని పోలీస్ అధికారులకు లేదా కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని ఎస్పీ గారు కోరారు.

## ఈనెల 21న చింతూరులో జరగబోయే అమరవీరుల సంస్మర సభను జయప్రదం చేయండి పొడియం రామారావు



కూనవరం:- డిసెంబర్ 10: (నేటి శుభోదయం ) మండలం పెద్దఆర్కూర్ గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పాయం వెంకటయ్య అధ్యక్షతన ఆర్కుర్లో జరిగినది ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పేరుతో గిరిజనులను నిండా ముంచినారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కాంటూర్ల పేరుతో ముంపుని విభజించి తప్పుడు లెక్కలు కడుతున్నారని ఆయన అన్నారు పోలవరం ప్రాజెక్ట్ 41.5 కాంటూర్ కి గత 2022 సంవత్సరంలో పోలవరం ప్రాజెక్ట్ వద్ద 37 మీటర్లు వాటర్ నిల్వ ఉంచితే బ్యాక్ వాటర్ వలన కూనవరం మండలం సభరీ బెల్టు గ్రామాలన్నీ నీటమునిగా యి అని కానీ అధికారులు మండలంలోని 41.5 కాంటూర్ ఒకటే గ్రామాన్ని చూపించి చేతులు దులుపుకున్నారని ఆయన అన్నారు కావున పెద్దా ఆర్కుర్ గ్రామాన్ని యూనిటిక తీసుకొని 41.5లో కలిపి నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మరో జిల్లా కమిటీ సభ్యులు మడకంనాగమణి పార్టీ ఎక్స్ ఎంపీటీసీ పాయం సత్యనారాయణ స్థానిక పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రచారం లో దూసుకుపోతున్న అలవాల లింగయ్య





కూసుమంచి, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని నేలపట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా బిఆర్ఎస్ మద్దతు తో పోటీ చేస్తున్న యువకుడు,విద్యా వంతుడు, ఖమ్మం ఆర్జేసి కళాశాల ప్రిన్సిపాల్ అయిన అలవాల లింగయ్య ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈనెల 14న జరగనున్న ఎన్నికల్లో తన గుర్తు అయిన ఉంగరం పై ఓటువేసి తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువతను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.ప్రచారం సందర్భంగా లింగయ్యకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. మహిళలు ఎదురేగి హారతులు పట్టి ఆశీర్వదిస్తున్నారు. దీనిలో భాగంగా బుదవారం కూడా ఆయన ఇంటింటి కి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా లింగయ్య మట్లాడుతూ రానున్న ఎన్నికలలో నేలపట్ల సర్పంచ్ గా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేస్తానన్నారు.పంచాయతీ కి రావాల్సిన నిధులను సాధించేందుకు కృషి చేస్తానని,తద్వారా గ్రామంలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దోమల. వెంకులు, చెరుకుపల్లి నాగయ్య, జాల నాగయ్య, నీరుడు సంగయ్య, కొప్పుల గురవయ్య, మరియు వార్డ్ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






## సర్పంచ్ ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసు భారీ భద్రత ఏర్పాట్లు

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని

ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నాయకులు సహకరించాలి

శంషాబాద్ డీసీపీ యం రాజేష్



విశాలాంధ్ర -కొత్తూరు(**నేటి శుభోదయ**): ఈనెల 11న (గురువారం ) జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుకు బుధవారం కొత్తూరు సీఐ నరసయ్య ఆధ్వర్యంలో కొత్తూరు మున్సిపల్ కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ యం రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోలింగ్ కేంద్రాలవద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలోని మొత్తం 12 పంచాయతీల్లో ని పోలింగ్ కేంద్రాలవద్ద 3సిఐలు, 5గురు ఎస్ఐలు, సిబ్బంది మొత్తం 180 మందితో భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు సిఐ నర్సయ్య తెలిపారు. ఓటర్లు ధైర్యంగా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పోలిక్ కేంద్రాల వద్ద ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహారిస్తే సహించేది లేదని, నాయకులందరూ పోలీసులకు సహకరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గంగారాం,సిఐ లు,ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 20 లోపు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో తాత్కాలిక పద్ధతిన పని చేయుటకు దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్**

**ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులలో తాత్కాలిక పద్ధతిన నియామకాలపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజ గోపాల్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: డిసెంబర్ 20 లోపు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో తాత్కాలిక పద్ధతిన పని చేయుటకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజ గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న పిల్లలపై జరిగే అఘాయిత్యాలు, పోక్సో కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పరిష్కరించేందుకు మార్చి 2026 వరకు తాత్కాలిక పద్ధతిన స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పని చేసేందుకు అర్హత గల సీనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, సీనియర్ అసిస్టెంట్ కు నెలకు 22,750/- రూపాయలు, ఆఫీస్ సబార్డినేట్ కు నెలకు 15,600 /- రూపాయలు వేతనం అందించడం జరుగుతుందని అన్నారు. రిటైర్డ్ జ్యుడీషియల్ ఉద్యోగులు, ఇతర అర్హులు కూడా కాంట్రాక్ట్ పద్ధతిన నియామకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు దరఖాస్తు చేసుకునే పక్షంలో వారికి 65 సంవత్సరాలు నిండటానికి వీలు లేదని, తెలంగాణ మినిస్టీరియల్ సర్వీసులలో పదవి విరమణ పొందిన వారికి మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉందని అన్నారు. రిటైర్మెంట్ పొందిన జ్యుడీషియల్ సిబ్బంది దరఖాస్తు చేసుకోని పక్షంలో జనరల్ అభ్యర్థులకు అవకాశం లభిస్తుందని, వీరికి వయసు 18 నుంచి 34 లోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ.డబ్ల్యు.ఎస్. అభ్యర్థులకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు సడలింపు ఉంటుందని అన్నారు. సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ కు ఏదైనా విశ్వ విద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని, ఓఎస్ పోస్ట్ కు 7 నుంచి 10వ తరగతి వరకు ఏదైనా ఒకటి ఉండాలని, 10 కంటే ఎక్కువ చదివిన వారిని ఎంపిక చేయరని, డ్రైవింగ్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్, కుకింగ్ వంటి నైపుణ్యత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. బయట వారి నుంచి 20 కంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే మెరిట్ ప్రకారం షార్ట్ లిస్ట్ చేసి రాత పరీక్ష లేదా ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు డిసెంబర్ 20 సాయంత్రం 5.00 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బెల్ట్ షాపులను నివారించడంలో అధికారులు విఫలం




నేటిశుభోదయ-గోకవరం.: గ్రామాలలో బెల్టు షాపులను నివారించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ఆరోపించారు.




గోకవరం మండలం, కామరాజుపేట పంచాయతీ, శివరాం పట్నం లో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా, అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ నిరసన ధర్నాకు ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, నాయకత్వం వహించారు. ఈ ధర్నాని ఉద్దేశించి వీరాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో గ్రామ, గ్రామాన బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని, ఎనీ టైం మనీ ఏటీఎం లాగా ,ఎనీ టైం మద్యం ఈ బెల్ట్ షాపుల్లో అమ్ముతున్నారని దానివల్ల ప్రజలు మద్యానికి బానిసలై అనారోగ్యాల పాలై చిన్న వయసులోనే మరణిస్తున్నారని వాపోయారు. ఒకప్పుడు 80-100 ఏళ్ళు బ్రతికేవారని, ఇప్పుడు చిన్న వయసులోనే మరణిస్తున్నారు.కష్టపడి సంపాదించిన కూలీ డబ్బులు మద్యానికే తగలేస్తూ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారన్నారు. మద్యం, , మత్తు పానీయాలకు యువత బానిసలై పెడదోవ పడుతున్నారని, రోజురోజుకు మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, క్రైమ్ పెరిగిపోతుందని విమర్శించారు. అరికట్టవలసిన అధికారులు చూచి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఎక్సైజ్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మద్యం వ్యాపారులు తమ లాభాల కోసం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. తక్షణమే బెల్ట్ షాపులను అరికట్టి, మద్యపానాన్ని నివారించాలని, మత్తు పానీయాలకు యువత బానిసలు అవ్వకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఏపీ ఆర్ సి ఎస్, ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. . ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కె. సతీష్,నాయకులు రామలింగేశ్వరరావు, ఏ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, గ్రామ నాయకులు జోకా పెద్దా,అర్జున్ , రవణ, నాగేశ్వరావు ,వీరలక్ష్మి,సూర్యవతి,రఘుపతి,నాగమణి, లక్మన్ తదితరులు నాయకత్వం వహించారు.

## పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్ లో 7 స్క్రీన్లు ఏర్పాటు**

**360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు**

**సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామ పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న వెబ్ క్యాస్టింగ్




మానిటరింగ్ సెల్ ను బుధవారం పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి జరుగుతున్నాయని, వీటిలో మొత్తం 360 క్రిటికల్



పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో మానిటరింగ్ సెల్ లో 7 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటీ విడత పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి, సజావు ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్





చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# గ్రామ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మొదటి విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు సర్వం సిద్ధం**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ**

**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**

**రఘునాథపాలెం రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా స్వేఛగా



తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్



దురిశెట్టి పిలుపు నిచ్చారు. డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందరరేగా రఘునాథపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను



బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పలు సూచనలు చేస్తూ, ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ తీసుకోవడం, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్ల కౌంటింగ్, సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారు, వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మాట్లాడుతూ డిసెంబర్ 11 గురువారం మొదటి విడతలో జిల్లా నందు ఏడు మండలాలలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిరీ?త సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళినిఉల్లంఘించరాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నరసింహారావు, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జనవాణి కార్యక్రమం

**జనసందోహంతో కిక్కిరిసిన వేలేరుపాడు మండలం.**



వేలేరుపాడు : (నేటి శుభోదయ): పోలవరం నియోజకవర్గం వేలేరుపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ' జనవాణి '




కార్యక్రమం జనసందోహంతో కిక్కిరిసింది. మండల వ్యాప్తంగా వచ్చిన సమస్యలను ప్రత్యక్ష వేదికపై స్వీకరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ప్రతి ఫిర్యాదు దారుణి? వ్యక్తిగతంగా కలుసుకుని వినిపించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చేపట్టనున్నట్లు భరోసా ఇచ్చారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటిని వెంటనే పరిష్కార దిశగా తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి అభ్యర్థనను నమోదు చేసి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆదేశించాం" అని ఎమ్మెల్యే తెలిపారు. జనవాణి కార్యక్రమం నిర్వహణపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, "సమస్యను వినిపించడానికి ఇక కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజలకు అందుబాటులోకి వచ్చి పరిష్కార మార్గం చూపుతున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సేవలు ప్రశంసనీయం" అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, పోడియం తులసి, సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, రాయల రవికుమార్, మంచర్ల సమ్మయ్య, సోదే కళ్యాణ్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపుటీ సురేష్, సావిలి ఆనందరావు, టిడిపి సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కొర్రి కౌశిక్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, వివిధ శాఖల అధికారులు, పి4 టీమ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రూ. 5.50 కోట్ల వ్యయంతో కొత్త రహదారికి శంకుస్థాపన చేసిన- ఎమ్మెల్యే



వేలేరుపాడు : (నేటి శుభోదయ): వేలేరుపాడు మండల పరిధిలో మొత్తం రూ. 5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న శాశ్వత రహదారి నిర్మాణ పనులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మండలంలోని గ్రామాలకు సమగ్ర రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నాణ్యమైన రహదారి నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నాం, అని గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధే మా లక్ష్యం అని, ప్రతి రహదారి పనిని వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాల్సిందిగా సంబంధిత శాఖకు ఆదేశించాం" అని పేర్కొన్నారు.

### శంకుస్థాపన చేసిన రహదారి మార్గాలు:



వినాయకపురం - రెడ్డిగూడెం క్రాస్ రోడ్, రెడ్డిగూడెం క్రాస్ రోడ్, టు - కోయిదా రోడ్, వసంతవాడ - రుద్రమకోట రోడ్ , రుద్రమకోట, టు - వేలేరుపాడు రోడ్, కుక్కునూరు టు అశ్వరావుపేట - రెడ్డిగూడెం క్రాస్ రోడ్డు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, పోడియం తులసి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, రాయల రవికుమార్, మంచర్ల సమ్మయ్య, సోదే కళ్యాణ్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపుటీ సురేష్, సావిలి ఆనందరావు, టిడిపి సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కొర్రి కౌశిక్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, అలాగే వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమం కోసం పాటుపడతాను : దుస్సా జనార్ధన్




ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్ధన్ సమావేశంలో పాల్గొని మధిర బార్ ను ఉద్దేశించి మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బార్ కౌన్సిల్ మెంబర్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. పుల్లారావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, దిరిశాల జగన్ మోహన్ రావు, రమేష్, సతీష్, పుట్టా శ్రీనివాస్, విజయకుమార్, వి. మాధురి తేజ, సంధ్య సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై రిలీవ్ అయిన కె. రమేష్ బాబుకు ఆత్మీయ సత్కారం..

**ఆత్రేయపురం మండలం డిప్యూటీ ఎంపీడీవోగా బదలి**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.): తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన కోరుకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి కె రమేష్ బాబు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పై ఆత్రేయపురం మండలానికి బదిలీ అయ్యారు. ఈసందరరేగా మండల కేంద్రమైన కోరుకొండ మేజర్ గ్రామ పంచాయితీ గ్రేడ్ 1 కార్యదర్శిగా మూడేళ్ల కాలం పాటు బాధ్యతలు నిర్వర్తించిన ఆయనకు కోరుకొండ గ్రామపంచాయతీలో ఘన సత్కారం చేశారు. డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొంది కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంనకు బదిలీ






చేస్తూ, ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన రిలీవ్ అయిన సందరరేగా గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ, వీర గణేష్, సచివాలయం అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సత్కార కార్యక్రమానికి కోరుకొండ ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందరరేగా ఎంపీడీవో అశోక్ కుమార్, గ్రామ సర్పంచి లక్ష్మీసరోజా, వీర గణేష్ మాట్లాడుతూ, రమేష్ బాబు కోరుకొండలో చేసిన సేవలను గుర్తు చేస్తూ ప్రశంసించారు. ఈసందరరేగా రమేష్ బాబు మాట్లాడుతూ, తన 30 ఏళ్ల సర్వీసులో మూడేళ్ల కాలం పాటు కోరుకొండలోనే బాధ్యతలు నిర్వర్తించానని సహసర అధికార యంత్రాంగం, ప్రజలు సిబ్బందితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని, అందరికీ క ృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్లు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ సచివాలయా సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కోరుకొండ డిప్యూటీ ఎంపీడీవో మహేష్ ప్రతాప్, వెళౌరే అసిస్టెంట్ శ్వేతా, ఐశ్వర్య, సచివాలయం అధికారులు, ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్కాజిగిరి లో జర్నలిస్టుల మహాసభ

**పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి**




మల్కాజిగిరి, డిసెంబర్10,**(నేటి శుభోదయ):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభ మల్కాజిగిరి నియోజకవర్గం నెరేడ్ మెట్ లో ఈ నెల 14న జరుగనున్నాయి. ఈ సందర్భంగా బుధవారం మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాసభ విజయవంతంగా జరగాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యు జేఎఫ్ జిల్లా కన్వీనర్ జి హరి ప్రసాద్, కో కన్వీనర్ పి మల్లేష్ గౌడ్, సీనియర్ జిల్లా నాయకురాలు రోజా రాణి, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## చేవెళ్ల డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ సదస్సులో,, వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం,,




నేటి శుభోదయ వికారాబాద్ 10డిసెంబర్: వికారాబాద్ ప్రభుత్వ సిడిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వి గీత లక్ష్మీ పట్నాయక్ ఆదేశాల మేరకు చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన" భారతదేశం ఎస్ డి జి -16 శాంతి,న్యాయం సమానత్వ సమాజాలను బలపరచడం" అనే సెమినార్ కార్యక్రమంలో వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని తమ అమూల్యమైన సందేశాలను ప్రకటించారు. అంతేకాకుండా ఈ సెమినార్ కార్యక్రమంలో వికారాబాద్ డిగ్రీ కళాశాల అధ్యాపకులైన అర్థశాస్త్ర విభాగం నుండి డాక్టర్ కరీముల్లా, చరిత్ర విభాగం నుండి చిన్న సోమన్న, రాజనీతి శాస్త్రం విభాగం నుండి కే ప్రభు, మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శాంతి న్యాయం అనే అంశాల పట్ల విద్యార్థులు ఇచ్చిన ప్రసంగాలకు మరియు అధ్యాపకుల యొక్క ప్రజెంటేషన్ నీ ఆ సెమినార్ లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ అయిన ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అభినందించారు.



## వరకట్న వేధింపులకు బలి ఐన యువతి.....

### నలుగురు దోషులకు ఏడేళ్ల జీవిత ఖైదు....

నేరెడ్‌మెట్, డిసెంబర్ 9:(నేటి శుభోదయ): వరకట్న వేధింపులు తాళలేక యువతి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలో నలుగురు దోషులకు సెషన్స్ న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. మల్కాజ్‌గిరి పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన వరకట్న హత్య కేసులో ప్రధాన సెషన్స్ జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి బుధవారం తీర్పు వెల్లడిస్తూ నలుగురికీ ఏడేళ్ల జీవిత ఖైదు విధించారు. ఈ కేసు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కుషాయిగూడలోని ప్రధాన సెషన్స్ న్యాయస్థానంలో విచారణకు వచ్చింది.

**ఈ కేసు వివరాల్లోకెళితే**

న్యూ బోయిన్‌పల్లికి చెందిన నాగమల్లి సందీప్ కుమార్ నవంబర్ 1, 2015న మల్కాజ్‌గిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన సోదరి ఎన్. రాధిక (భర్త: నకిరికంటి సతీష్ కుమార్) ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి మల్కాజ్‌గిరి సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటుండేదని పేర్కొన్నారు. ఆ రోజు దుస్తులు ఉతుకుతున్న సమయంలో అకస్మాత్తుగా తీవ్ర వాంతులు రావడంతో పరిస్థితి విషమించిందని, భర్త ఫోన్ ద్వారా సమాచారం అందించాడని తెలిపారు. వెంటనే ఎల్.కే. ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదుదారు పోలీసులను ఆశ్రయించడంతో వరకట్న హత్య కేసుగా నమోదు చేశారు. దర్యాప్తు పూర్తయ్యాక కేసును సెషన్స్ కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయస్థాన విచారణలో వరకట్నం పేరిట మృతురాలిని శారీరకంగా, మానసికంగా వేధించి హతమార్చినట్లు అభియోగాలు నిర్ధారణకు వచ్చాయి. ఈ నేపథ్యంలో భర్త నకిరికంటి సతీష్ కుమార్‌తో పాటు మామ నకిరికంటి సర్వేశ్వర్ రావు, ఆడపడుచు గౌరు సరిథాదేవి, అత్త నకిరికంటి అందాలు ు నలుగురినీ దోషులుగా నిర్ధారించిన న్యాయస్థానం వారందరికీ ఏడేళ్ల జీవిత ఖైదు శిక్ష విధించింది. వరకట్న వేధింపులపై కోర్టు తీసుకున్న ఈ కఠిన నిర?యం సమాజానికి గట్టి హెచ్చరికగా నిలుస్తోందని న్యాయవర్గాలు పేర్కొన్నాయి.

## కంబాల ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ





నేటిశుభోదయ-గోకవరం.: విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలు సూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. మూడు నియోజకవర్గాల పరిధి గ్రామాలలో వేలాది మందికి విద్య, వైద్య, ఆర్థిక పరంగా తన సేవలను అందిస్తున్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, తన వద్దకు సహాయం కోసం వచ్చే వారికి నిత్యం అయన చేసే దాన ధర్మాలు అనేకం. అయన చేసే సేవా కార్యక్రమంలో బియ్యం పంపిణీ కార్యక్రమం ఒకటి. ఆకలి బాధతో పేదవారు ఎవరు కూడా బాధపడకూడదనే సంకల్పంతో ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కంబాల శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల గ్రామాల్లో నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, భర్తను కోల్పోయి ఏ ఆధారం లేని మహిళ కుటుంబాలకు ప్రతి నెల వారి కుటుంబ సంఖ్యను బట్టి 15, 20, 25 కేజీల చొప్పున బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గత ఏడాదిన్నరగా ప్రతి నెల బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డిశంబర్ నెలకు సంబంధించి ఆయా గ్రామాలలోని పేదలకు కంబాల శ్రీనివాసరావు సిబ్బంది, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, బియాన్ని పంపిణీ చేసారు.

## ఆదరిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### అందరూ నా అనుకొని పనిచేశా

### అవకాశమస్తే ఉత్తమ గ్రామ పంచాయతీ కై కృషి...నరేందర్ గౌడ్ పద్మజ...



ఉమ్మడి జిల్లా బ్యూరో (డిసెంబర్ 10) నేటి శుభోదయ ...లింగసానిపల్లె గ్రామ అభివృద్ధికై నా వంతు పూర్తి సహకారం అందించాలని గ్రామ సర్పంచ్ అభ్యర్థి జి నరేందర్ గౌడ్ పద్మజ మీడియాతో తెలిపారు. 20 సంవత్సరాలుగా తలలో నాలుకల అందరితో కలిసి కలుపుకొని పనిచేశానని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి మరి నిధులు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తానన్నారు.గ్రామాల్లో వీధిలైట్లు అండర్ డ్రైనేజ్ రోడ్ల నిర్మాణం చేపట్టి మీ ఆప్యాయత పొందుతారని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవనం ఏర్పాటుకు మరియు యువతకు లైబ్రరీ ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు నన్ను ఆదరిస్తున్నారని వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోరుకునే వ్యక్తిని ఉన్న విషయం గ్రామ ప్రజలకు తెలుసని అన్నారు. అతని వెంట ప్రచారానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రచారానికి వచ్చిన మహిళలు మాట్లాడుతూ మా గ్రామస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తి నరేందర్ గౌడ్ కనుకనే అతని వెంట నడుస్తున్నామని తెలిపారు

## డిజిటల్ యుగంలో నూతన మానవ హక్కులను పరిరక్షించుకోవాలి

### పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు లీలావతి



విజయవాడ, డిసెంబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): క్రీ.పూ. 539 లో బాబిలోనియా త్రవ్వకాలలో లభించిన మట్టి పలకలపైన రాజు సైరస్ ది గ్రేట్ బానిసలందరికీ స్వేఛ్ఛను ప్రసాదించినట్లు లిఖించబడిందని, చరిత్ర లో ఇదే తొలి మానవ హక్కుల ఆనవాళ్లని తెలుపుతుందని విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు పామర్తి లీలావతి



అన్నారు. బుధవారం శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిజిటల్ స్వేఛ్ఛ - 21వ శాతాబ్దపు నూతన మానవ హక్కులు అంశం పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు.ఆధునిక కాలంలో పరిఢవిల్లుతున్న డిజిటల్ యుగంలో నూతన మానవ హక్కుల గురించి మాట్లాడుతూ వ్యక్తులు నేడు తమ ఆర్థిక, సామాజిక, కుటుంబ వ్యవహారాలన్నింటిని ఇంటర్నెట్ ద్వారా నే నిర్వహిస్తున్నారన్నారు. అయితే దీనిలో సాంకేతిక విద్యావంతులు ఆయా అవకాశాలు అఃదిపుచ్చుకోవడం లో ముందు ఉండగా, ఆ పరిజ్ఞానం లేనివారు వెనుక బడుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతమైన ఇంటర్నెట్ నేటికీ అందుబాటులో లేకపోవడం ఇదొక సరికొత్త అసమానత గా మారిందని, డిజిటల్ పరిజ్ఞానం వలన అన్ని సేవలు ఆన్ లైన్ ద్వారా నిర్వహించడం వలన ఎంతో ఖర్చు, శ్రమ తగ్గిందన్నారు. అయితే ఇదే సమయంలో ఆ పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరాల రేటు పెరిగిందని, ఆనతి లైన్ హెరాస్మెంట్, బుల్లీయింగ్, తప్పు సమాచారం ప్రసారం చేయడం, ఎకౌంట్ ల నుండి డబ్బు కాజేయటం వంటి నేరాలు పెరిగిపోయాయని అన్నారు. భారత దేశంలో ప్రతి పదినిమిషాలకు ఒక సైబర్ నేరం జరుగుతుందని నివేదిక లు తెలుపుతున్నాయన్నారు. దీని నివారణకు విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, కుటుంబ సభ్యులను తోటి వారిని ఈ విధమైన నేరాల పట్ల అప్రమత్తం చేయాలన్నారు.భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని ఒక సైబర్ సైన్యం గా మారి సమాజం పట్ల బాధ్యత తో వ్యవహరించాలని డాక్టర్ లీలావతి సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.సుబ్రహ్మణ్య కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మీ ఫోన్లకు వచ్చే మెస్సెజ్లనుక్షణ?ంగా పరిశీలించిన తరువాతే సమాధానం గాని క్లిక్ చేయడం గాని చేయాలన్నారు. అలా చేయకుండా క్లిక్ చేస్తే మీ బ్యాంకు అక్కౌంట్లో ఉన్న డబ్బు మాయమైపోతుందన్నారు.కళాశాలలో విద్యార్థినులకు



నిర్వహించిన పోటీలలోని విజేతలైన విద్యార్థినులకు సర్టిఫికెట్ లను లీలావతి, సుబ్రహ్మణ్య కుమార్ లు అందచేశారు.అనంతరం దుశ్శాలువా, జ్ఞాపిక తో సత్కరించినందుకు డాక్టర్ లీలావతి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలోసరళ,మంజుల,శశి, శ్యామల, హిమజ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా, వినుకొండ నియోజకవర్గంలో సేకరించిన 63 వేల పైచిలుకు సంతకాల పత్రాల





వినుకొండ :బినేటి శుభోదయ: ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా, వినుకొండ నియోజకవర్గంలో సేకరించిన 63 వేల పైచిలుకు సంతకాల పత్రాలు ఈరోజు నిర్వహించిన భారీ ర్యాలీ ద్వారా ఘనంగా సమర్పించబడ్డాయి అన్నారు ఈ సందరరేగా మీడియాతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఆమోదం పొందగా, వాటిలో ఏడు కాలేజీలు నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం "నిధులు లేవు" అనే పేరుతో మిగిలిన కాలేజీల నిర్మాణాలను ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి, వాటిని




ప్రైవేటు చేతులకు అప్పగించేందుకు చర్యలు చేపడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇది ప్రజల ప్రయోజనాలను హరిస్తుందని, అలాంటి నిర?యాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించదని స్పష్టం చేశారు. ఈ పోరాటం పూర్తిగా ప్రజల కోసం, ప్రత్యేకించి సాధారణ కుటుంబాలకు అందుబాటు వైద్య విద్య మరియు వైద్య సేవలు అందించేందుకు చేస్తున్నదని బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి





**(నేటి శుభోదయ):** ప్రజలు వంద శాతం ఓటింగ్ లో పాల్గొనాలి..జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్,... ఉమ్మడి జిల్లా బ్యూరో డిసెంబర్ 10 నేటి శుభోదయ..జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆయా మండలాల పరిధిలోని ఓటర్లు రేపు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో ఓటర్లు స్వచ్ఛందంగా 100% భాగ్యస్వామ్యం కావాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం వంటిదని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకొనే అవకాశం కల్పించిందని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి ప్రజాస్వామ్య పరిణతిని చాటాలన్నారు. తమ ఓటు హక్కుతో గ్రామాల అభివృద్ధికి నిస్వార్ధంగా పనిచేసే నాయకుల ఎన్నుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ ప్రక్రియలో పాల్గొని పోలింగ్ శాతాన్నిపెంచడానికి తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. కుల, మతాలు, జాతి భేదం లేకుండా రాజ్యాంగం తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే అవకాశాన్ని ఇచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని



చెప్పారు 1,118 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు స్లిప్పులు పంపిణీ చేశామని, ఇంకా అందని వారు ఆయా పరిధిలోని బీఎల్వోల నుంచి పొందొచ్చన్నారు. ఓటరు స్లిప్పులు లేకపోయినా గుర్తింపు కార్డుతో వెళ్లి సంబంధిత పోలింగ్ కేంద్రంలో వివరాలు తెలియజేసి ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఓటర్లు తమ వెంట ఏదైనా ఫొటో గుర్తింపు కార్డు తీసుకురావాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ రేపు ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్లకు కోరారు సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




వినుకొండ :బినేటి శుభోదయ: వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం నందు బుధవారం ప్రజల సమస్యలను పరిష్కరించే కార్యక్రమం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్వయంగా ప్రజల నుండి వినతులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించారు.వసతి, విద్యుత్, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు వంటి పలు అంశాలపై వినతులు వచ్చాయి. చీఫ్ విప్ కొన్ని సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి, తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. తమ సమస్యలను నేరుగా చీఫ్ విప్ కి చెప్పుకునే అవకాశం లభించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నందుకు వారు జీవీ కి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని తెలియజేశారు.



## త్వరలో మరో నాలుగు ఆర్వోబీలు


### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు, ఢిల్లీ, నేటి శుభోదయ ::: ఇప్పటికే మంజూరైన 13 ఆర్వోబీలకు తోడు మరో నాలుగు ఆర్వోబీ/ఆర్యూబీలు త్వరలో రాబోతున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు సందర్భంగా లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ సమాధానం ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. అటపాక - వరాహపట్నం ( ఎల్ సి - 83), వదర్లపాడు - వరాహపట్నం (ఎల్ సి - 86), పల్లెవాడ- రామవరం (ఎల్సి - 91) ఆర్వోబీలపై డీపీఆర్ తయారీ పనులు జరుగుతున్నాయన్న కేంద్ర మంత్రి కొక్కెరపాడు రైస్ మిల్లు (ఎల్సి - ) వద్ద నిర్మించే ఆర్వోబీకు ఇప్పటికే అనుమతి మంజూరు చేసినట్టు తెలిపారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 11,686 కోట్లతో మొత్తం 316 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్డు అండర్ బ్రిడ్జిలు అనుమతులు మంజూరైనట్లు కేంద్రం తెలిపిందన్నారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో ఏ రైల్వే గేటు వద్దా ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

## జవహర్‌నగర్‌లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

### న్యాయం, సమానత్వమే లక్ష్యం : చెరుకు రమేష్



జవహర్‌నగర్, డిసెంబర్ 10:**(నేటి శుభోదయ):** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని జవహర్‌నగర్‌లో సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ (ఎస్జేఎఫ్ఐసీఆర్సీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ అధ్యక్షత వహించగా, సంస్థ ఫౌండర్ డాక్టర్ దివాస్లామ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు, న్యాయం అందేలా రాజకీయ వ్యవస్థ మరింత బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణలో యువత, మహిళల పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. రాజకీయ, సామాజిక జీవనంలో మానవ హక్కుల విలువలు మరింత బలపడాల్సిన అవసరం ఉందని వక్తలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జేఎఫ్ఐసీఆర్సీ జాతీయ చైర్మన్ షౌకత్ మీర్జా, గుజరాత్ యూత్ ప్రెసిడెంట్ సయ్యద్ ముజమిన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రంగా శ్రీనివాస్ గౌడ్, ఉమెన్ అధ్యక్షురాలు లక్ష్మీ శ్రావణి పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర బృంద సభ్యులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు రంగుల శంకర్, మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. ఆధార్ కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్. కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు. ఇండియన్ పాస్పోర్ట్,ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు. దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం.ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్,ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్. స్మార్ట్ కార్డు, ఏంపీ లకు జారీ చేయబడిన గుర్తింపు కార్డు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.

## మూడు వందల వార్డుల ముసాయిదాపై ప్రజాభిప్రాయాలు సేకరణ...

### తూంకుంట డివిజన్ ప్రజలకు డిప్యూటీ కమిషనర్ జ్యోతి వినతి




తూంకుంట, డిసెంబర్ 10:**(నేటి శుభోదయ):** గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిని మూడు వందల వార్డులుగా విభజిస్తూ విడుదల చేసిన ముసాయిదాపై ప్రజల అభిప్రాయాలను స్వీకరిస్తున్నట్లు తూంకుంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి తెలిపారు. తాజాగా జీహెచ్ఎంసీలో కలిసిన




మున్సిపాలిటీలను కలుపుకుని ప్రభుత్వం గెజిట్ విడుదల చేసినట్టు వెల్లడించారు. ప్రతి వార్డుకు సంబంధించిన సరిహద్దుల వివరాలతో ముసాయిదా ప్రతులను తూంకుంట సర్కిల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. 10వ సెప్టెంబర్ నుండి ఏడు రోజులు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలు నేరుగా కార్యాలయానికి వచ్చి తమ అభ్యంతరాలు లేదా సూచనలు ప్రత్యేక నమూనా పత్రంలో అందజేయాలని కోరారు. తూంకుంట డివిజన్ ప్రజల భాగస్వామ్యంతోనే తుది వార్డు విభజన ఖరారు చేస్తామని డిప్యూటీ కమిషనర్ జ్యోతి స్పష్టం చేశారు. 10ఎస్ ఎమ్ పి టి 1 తుంకుంట డివిజన్ కు ప్రజాభిప్రాయ సేకరణ కోసం డిప్యూటీ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి వినతి చేస్తున్న దృశ్యం

## డిఆర్ డీప ఉన్నతి పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఎగ్ కార్ట్ ను ప్రారంభించిన - ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి : (నేటి శుభోదయ): మండలంలోని కామయ్యపాలెంలో ' డీఆర్డీఏ ' ఆధ్వర్యంలో ఉన్నతి పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఎగ్ కార్ట్ వ్యాపార సముదాయాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థిరత్వం, స్వయం ఉపాధి అభివృద్ధి, కుటుంబోత్థానానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ మహిళలు వ్యాపార రంగంలో ముందుకు సాగేందుకు ఉన్నతి పథకం కీలక పాత్ర పోషిస్తోందని, కామయ్యపాలెం గ్రామానికి చెందిన ఆముదాలపల్లి నాగ తులసి, కుమార్ కుటుంబానికి ప్రభుత్వం





అందించిన ఈ కోర్టు ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. గ్రామీణ స్థాయిలో స్వయం సహాయక సమూహాలు, మహిళా శక్తీకరణ, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం ఇలాంటి పథకాలు మరింత బలంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, వెలుగు సిసి రామలక్ష్మి, గ్రామ ప్రెసిడెంట్ బండారు అనిల్, బండారు ధనయ్య, కూటమి నాయకులు గుడపాటి అరుణ్ కుమార్, మడకం మల్లేష్, గుడెల్లి లక్ష్మి నారాయణ, పానుగంటి శ్రీను, బండారు మధు, పేరం శ్రీను, పేరుబోయిన నాగరాజు, సిరిబత్తుల స్వామి, ఏలూరి ఏసేపు, డీఆర్డీఏ ఏపిఎం బళ్ళారి శ్రీనివాస్ సిబ్బంది పలు శాఖల అధికారులు, తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రూ. 1.50 లక్షల వ్యయంతో

### స్టెమ్ ల్యాబ్ డిజిటల్ లెర్నింగ్ సెంటర్ ను ప్రారంభించిన



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లి ఏపీ టీడబ్ల్యూఆర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు ?1 కోటి 50 లక్షల వ్యయంతో ఏర్పాటైన స్టెమ్ లాబ్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్లను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు తీరు మార్చే సాంకేతిక విద్యా వాతావరణం, నూతన ఆవిష్కరణలకు దారి తీసే స్టెమ్ ల్యాబ్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్లు అత్యంత ప్రాధాన్యత కలిగినవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ, ఆదివాసి





ప్రాంతాల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక సాధనాల ద్వారా పోటీ ప్రపంచంలో ముందుకు సాగే అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం తో పాటు సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శులు కరాటం సాయి, గడ్డమణుగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, జనసేన జిల్లా నాయకులు చోడిపిండి సుబ్రహ్మణ్యం, ఐటిడిఏ పి.ఓ. రాముల నాయక్, రోటరీ ప్రతినిధులు, రెడ్డి ల్యాబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## ఇరుముడులు ధరించి

### శబరి మలకు ఎల్లంపేట్ అయ్యప్ప స్వాములు

శామీర్ పేట డిసెంబర్ 10:**(నేటి శుభోదయ):** ఎల్లంపేట్ శ్రీ అష్టసిద్ధి గణపతి దేవాలయంలో సన్నిధానంగా అయ్యప్ప మండల దీక్ష పూర్తిచేసుకున్న స్వాములు గురువారం ఇరుముడులు ధరించి శబరి మలలో కొలువైన అయ్యప్ప స్వామి దర్శనార్థం భక్తిశ్రద్ధలతో బయలుదేరారు. శ్రీనివాస్ గౌడ్, హరిప్రసాద్ గౌడ్ గురుస్వాములుతో పాటు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గౌరారం జగన్ గౌడ్ సీనియర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ శబరి యాత్ర ప్రారంభమైంది. ఇరుముడుల బంధనాలను అశోక్ గౌడ్, ఎస్ఆర్కే, సిద్ధం గణపతి, సగ్గు ఆంజనేయులు యాదవ్ గురుస్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతి దేవాలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరిన స్వాములు ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మంగళారతులతో శ్రీకారం చుట్టి శబరి మలయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది అయ్యప్ప స్వాములు, భక్తులు, బంధుమిత్రులు పాల్గొని భక్తి పారవశ్యాన్ని నెలకొల్పారు. అయ్యప్ప స్వామి కృపతో సమాజంలో శాంతి, సమృద్ధి, సదాచారం నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు. ఓం స్వామియే శరణం అయ్యప్ప అంటూ మారుమోగిన నామస్మరణల మధ్య యాత్ర ఘనంగా సాగింది.

# చిత్రపురి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేశాను

డబుల్ రిజిస్ట్రేషన్లు చేయలేదు
మా కమిటీ పైన తప్పుడు
ఆరోపణలు చేయడం సరికాదు
వచ్చే చిత్రపురి ఎన్నికలో మా ప్యానల్ను
గెలిపిస్తే సమస్యలను పరిష్కరిస్తాము
కాలనీ మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్
సమావేశంలో మాట్లాడుతున్న వల్లభనేని అనిల్




రాజేంద్రనగర్ నేటి శుభోదయ: చిత్రపురి కాలనీ సంక్షేమమే లక్ష్యంగా పని చేశామని కాలనీ మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..




చిత్రపురికాలనీలో 4500 కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు. మంగళవారంతో చిత్రపురి కమిటీ పదవి కాలం ముగిసిందని వల్లభనేని అనిల్ తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితం ఎన్నో ఒడి దుడుకుల మధ్య తాము మా కమిటీ సభ్యులు గెలుపొందామన్నారు. చిత్రపురి కాలనీ ఎస్బీఐ బ్యాంక్ నోటీస్లు ఇవ్వడం, ఇళ్లను యాక్షన్ వేస్తామన్నపుడు చాలా మంది ఫైనాన్సర్ దగ్గరికి వెళ్ళామన్నారు. బ్యాంక్ లో ఉన్న అప్పు తీర్చడం కోసం చేదాలవడ శ్రీనివాస్ అనే వ్యక్తి దెగర అప్పు తీసుకోని అప్పు తీర్చడం జరిగిందన్నారు. కో ఆపరేటివ్ రూల్స్ ప్రకారం అప్పు తీసుకోని అప్పు తీర్చామన్నారు. కోట్ల విజయ్ భాస్కర్ హయాంలో చిత్రపురి కాలనీకి 67 ఎకరాల స్థలాన్ని కేటాయించారన్నారు. 2002 సంవత్సరంలో రూ.22 లక్షలకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలనుండి సమస్యలతో నెట్టుకుంటూ వస్తున్నామన్నారు. ఐదు సంవత్సరాలు చిత్రపురి లో నీటి సమస్య లేకుండా ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. 2023 లో ఎంఐజీ నిర్మాణం పూర్తి చేసి 1176 కుటుంబాలకు చిరంజీవి చేతులమీదుగా ఇళ్లను అందించమన్నారు. 2023 లో 1500 వందల మందికి రిజిస్ట్రేషన్ చేశామన్నారు. 2023 లో కొంతమంది 336 అక్రమ రిజిస్ట్రేషన్లు చేశామని ఆరోపణలు చేశారన్నారు. 2023 లో రిజిస్ట్రేషన్లు ఆగిపోతే బయట నుండి డబ్బులు తీసుకోని వచ్చి పనులు పూర్తి చేసామని తెలిపారు. కొంతమంది కావాలనే జనరల్ బాడీ మీటింగ్కి రాకుండా కోర్టు వెళ్లి



అడ్డుకుంటున్నారన్నారు. కమిటీ సభ్యులు ఏదైనా తప్పు చేసి వుంటే పేపర్ ఎవిడెన్స్ ఇవ్వమనని అడిగామన్నారు. కమిటీ ఏ తప్పులు చేసిందో చెప్పాలన్నారు. చిత్రపురి కాలనీ కమిటీ పైన హై కోర్టులో 112 కేసులు వేశారన్నారు. 90శాతం నిజమైన సినీ కార్మికులకు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసామని, 336 రిజిస్ట్రేషన్ లు డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు అన్ని తప్పుగా ప్రచారం చేస్తున్నారు. 336 రిజిస్ట్రేషన్ ఆదార్ కాపీ కోర్ట్ ఇచ్చిందన్నారు. 5000 కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయని, సినీ కార్మికులు కాని వారికీ ప్లాట్ తీసివేసి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగిందన్నారు. కొంతమంది ఎలా ఇస్తారు అన్ని ప్రశ్నిస్తున్నారు. ఠాగూర్ అనే వ్యక్తి రో హౌస్ కి డబ్బులు కట్టారన్నారు. వ్యక్తిగతంగా కూడా దూషణలు చేస్తున్నారని, కొంతమంది చిత్రపురి కాలనీ అభివృద్ధి కొసం ఎవరు పాటుపడుతారో వారిని ఎన్నుకోవాలన్నారు. చిత్రపురి ఎన్నికలో తమ ప్యానల్ ని గెలిపిస్తే ఉన్న 400 కోట్ల ప్రాజెక్ట్ కంప్లెంట్ చేస్తామని, చేదాలవడా అప్పు తీర్చాలంటే 400 కోట్ల ప్రాజెక్టు పూర్తి చేస్తేనే అప్పు తీర్చాగలమన్నారు. ఎంఐజీ,ఎల్ ఐజీలో ఉన్న సమస్యలు అన్ని తమ ప్యానల్ ని గెలిపిస్తే తీరుస్తామన్నారు. రౌ హౌస్ వారి వల్లే ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సినీ కార్మికులకు వేటింగ్ లో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, సినీ కార్మికులకు న్యాయం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ పి. ఎస్. ఎన్. దొర,కమిటీ నెంబర్స్,టి లలిత,,కొంగర రామకృష్ణ ప్రసాద్,అలహరి, బత్తుల రఘు,వేణుగోపాలరావు,డి. రమేష్ బాబు,అనిత నిమ్మగడ్డ, తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు.బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వర్ని,చందూర్,మోస్రా మండల పరిషత్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిసంతృప్తివ్యక్తం చేశారు. తాగునీటివసతి ,వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి,షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా,పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు.ఎలాంటి లోటుపాట్లు, గందర గోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని,చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా,లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల






వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు.కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.ఇదిలాఉండగా,నవీపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎన్నికల పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సందర్శించారు.పోలింగ్ మెటీరియల్ పంపిణీ తీరును పరిశీలించారు.


## రూ. 3 కోట్ల వ్యయం తో

### నూతన రహదారికి శంకుస్థాపన చేసిన



పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెం నుండి రేగులకుంట వరకు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించబోయే రహదారి కి శంకుస్థాపన చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. సంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయ కొట్టి నూతన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు శ్రమాతివిరామం లేకుండా ప్రయాణ సౌకర్యాలు కల్పించడం, గ్రామీణ రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం కోటం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పోలవరం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని భరోసా వ్యక్తం ఇచ్చారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, గడ్డమణుగు రవికుమార్, ఏ పి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, జనసేన మండల అధ్యక్షులు తోట రవి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, కొయ్యలగూడెం సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, వెలుగు ఏపిఎం ఝాన్సీ, టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి రామారావు, పారేపల్లి నరేష్, టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, కోన కుమార్ బాబు, సోషల్ మీడియా కన్వీనర్ వామిశెట్టి మధు, దాకారపు మధు, ఎంపీటీసీ సుంకర రాజేష్, నులకానిశ్రీను, సింగంశెట్టి శ్రీను, నరాల శ్రీను, చిన్నం మహేష్, పారేపల్లి ప్రసాద్ తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.







## ఛత్తీస్గఢ్ లో 15 మంది మావోయిస్టులు లొంగుబాటు




ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: చతిస్గఢ్ రాష్ట్రంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రత దళాలు నిరంతరం విజయాలు సాధిస్తున్నాయి. బుధవారం ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో కోటి రూపాయల ఎక్కువ రివార్డు గల 15 మంది మావోయిస్టులు పోలీసు ఉన్నతాధికారులైన మహారాష్ట్ర డి జి రసీం శుక్ల, ఎస్పీ యల్ కె ఏలిశాలఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత వినోద్ సాయనా ఉన్నారు. ఇతనిపై 25 లక్షల రూపాయల రివార్డు కలదు. ఇతను చతిస్గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో చురుకుగా పనిచేశారు.

### గడ్చిరోలి లో 11 మావోయిస్టులు లొంగుబాటు.

పఖంజూర్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న గడ్చిరోలి లో 11 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వారందరి పై 89 లక్షల రూపాయలు రివార్డు ప్రకటించారు.

### కాంకేర్ లో నలుగురు మావోయిస్టులు లొంగుబాటు

మదన్వాడ మావోయిస్టు దాడిలో పాల్గొన్న ఒకరితో సహా నలుగురు మావోయిస్టులు లొంగిపోయారు. 23 లక్షల రూపాయల రివార్డు కలదు. నలుగురిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. లొంగిపోయిన సమయంలో ఎస్పీ ఐ కె ఎలిశాల పునరావాసం కింద ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను బహూకరించారు. లొంగిపోయిన వారందరూ సామాన్య జీవితం గడపవచ్చని, ప్రభుత్వం నుండి రావలసిన సహాయ సహకారాలు అన్ని అందుతాయని ఎస్పీ పేర్కొన్నారు.

## ఘనంగా 77 వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



మాచర్ల నేటి శుభోదయ: 1948 డిసెంబర్ 10 న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటారని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఆమోదించిన రోజును గుర్తు చేసుకుంటూ, మానవులందరికీ ఉండే స్వేచ్ఛ సమానత్వం, గౌరవాలను గుర్తుచేస్తూ మానవ హక్కుల ఉల్లంఘన పై అవగాహన పెంచటానికి, వాటి పరిరక్షణకు కృషి చేయటానికి ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారని, ప్రతి మనిషి తమ హక్కులను తెలుసుకొని స్వేచ్ఛగా జీవించాలని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను గురించి దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ వివరించాడు. 77వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కు నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కుక్కమూడి ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఓటు హక్కు భారత రాజ్యాంగం మనకు కల్పించినప్పటికీ ప్రతిరోజు హక్కులకు ఏదో ఒకచోట భంగం కలుగుతుందని, హక్కులకు భంగం కలిగితే మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకోవడం గర్వంగా ఉందని. ప్రజలు వివిధ పనులు మీద ఆఫీసుకు వచ్చే ప్రతి పౌరుడు ని అధికారులు గౌరవించాలని, వారి హక్కులకు భంగం కలిగించవద్దని వారి పనులను సకాలంలో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడక తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు దళిత నాయకులు కుక్కమూడి నెహెమ్య పేరుపోగు అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇరుముడులు ధరించి శబరి మలయ ఎల్లంపేట్ అయ్యప్ప స్వాములు




ఎల్లంపేట్:**(నేటి శుభోదయ):** ఎల్లంపేట్ శ్రీ అష్టసిద్ధి గణపతి దేవాలయంలో సన్నిధానంగా అయ్యప్ప మండల దీక్ష పూర్తిచేసుకున్న స్వాములు గురువారం ఇరుముడులు ధరించి శబరి మలలో కొలువైన అయ్యప్ప స్వామి దర్శనార్థం భక్తిశ్రద్ధలతో బయలుదేరారు. శ్రీనివాస్ గౌడ్, హరిప్రసాద్ గౌడ్ గురుస్వాములుతో పాటు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గౌరారం జగన్ గౌడ్ సీనియర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ శబరి యాత్ర ప్రారంభమైంది. ఇరుముడుల బంధనాలను అశోక్ గౌడ్, ఎస్ఆర్కే, సిద్ధం గణపతి, సగ్గు ఆంజనేయులు యాదవ్ గురుస్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతి దేవాలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరిన స్వాములు ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మంగళారతులతో శ్రీకారం చుట్టి శబరి మలయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది అయ్యప్ప స్వాములు, భక్తులు, బంధుమిత్రులు పాల్గొని భక్తి పారవశ్యాన్ని నెలకొల్పారు. అయ్యప్ప స్వామి కృపతో సమాజంలో శాంతి, సమృద్ధి, సదాచారం నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు. ఓం స్వామియే శరణం అయ్యప్ప అంటూ మారుమోగిన నామస్మరణల మధ్య యాత్ర ఘనంగా సాగింది.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఓటింగ్ కోసం18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు : కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: ఈ నెల 11,14,17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.

1)ఓటర్ కార్డు 2)ఆధార్ కార్డు 3)జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు 4)ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/బ్యాంక్ పాస్ బుక్ 5)కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు 6)డ్రైవింగ్ లైసెన్స్ 7)పాన్ కార్డ్ 8)ఫోటోతో కూడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ కుల ధృవీకరణ పత్రాలు 9)ఇండియన్ పాస్పోర్ట్ 10)ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ 11)కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు 12)ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు 13)దివ్యాంగుల గుర్తింపు కార్డు 14)పట్టాదార్ పాస్ పుస్తకం 15)రేషన్ కార్డు 16)ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం 17)ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్ 18)ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు.ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కోరారు.

## మూడవ విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,జనరల్ అబ్జర్వర్ శ్యాంప్రసాద్ లాల్ సమక్షంలో బుధవారం నిర్వహించారు.



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని ఎన్.ఐ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు.ఈ ప్రక్రియను కలెక్టర్,అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ,ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.ఈ ప్రక్రియలో నోడల్ అధికారి పవన్ కుమార్,జిల్లా పంచాయతీ కార్యాలయం ఏ.ఓ రాజబాబు పాల్గొన్నారు.

## రెండో విడత పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు నిషేధం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ జిల్లాలో ఈ నెల 14న ఎన్నికలు జరుగనున్న ధర్పల్లి,డిచ్పల్లి, ఇందల్వాయి,మాక్లూర్, మోపాల్, నిజామాబాద్, సిరికొండ,జక్రంపల్లి మండలాల పరిధిలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని,ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.44 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై మండలాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు.ఎఫ్.ఎస్.టి,ఎస్.ఎస్.టి,ఎం.సి.సి బృందాలు,పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని,కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.కాగా ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5.00 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు పై మండలాల్లో మద్యం షాపులను,కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన అవగాహన కార్యక్రమం లో - ఎమ్మెల్యే చిర్రి






పోలవరం ప్రతినిధి : (నేటి శుభోదయ): కొయ్యలగూడెం మండలం యర్రంపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన అవగాహన కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సోలార్ పవర్ వినియోగంతో ప్రతి కుటుంబం విద్యుత్ బిల్లులను తగ్గించుకోవడంతో పాటు అదనపు ఆదాయం కూడా పొందవచ్చని వెల్లడించారు. సూర్య ఘర్ యోజన ద్వారా గృహాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా భవిష్యత్‌లో విద్యుత్ వినియోగంలో రైతులు, మధ్యతరగతి ప్రజలకు భారీ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు పథకం అవకాశాలను సరిగ్గా వినియోగించుకోవాలని, అవసరమైన సాంకేతిక సహాయం, నమోదు ప్రక్రియలో ప్రభుత్వం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల జనసేన అధ్యక్షులు తోట, టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, కొయ్యలగూడెం సొసైటీ అధ్యక్షులు దుర్గిని శ్రీనివాస్, కోన కుమార్, మన్నిడి సాయిబాబా తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్లావత్ తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇస్లావత్ పంతులు నాయక్ విజయం కై విస్తృత ప్రచారం




తిరుమల పాలెం మండలం డిసెంబర్ 10 (నేటి శుభోదయ): ఇస్లావత్ తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పంతులు నాయక్ విజయంకై గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంతులు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ కి ఓటు వేయాలని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అనేక రకాల పథకాలు అందుతున్నాయని ఇద్దరమ్మా ఇల్లులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఉచిత కరెంటు ,500కే గ్యాస్ సిలిండర్, రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరతో పాటు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం. కాబట్టి ప్రజలు మీయొక్క అమూల్యమైన ఓటును "కత్తెర" గుర్తుపై వేసి నన్ను గెలిపించగలరని కోరుతున్నాను.

## 'సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ రాష్ట్రంలోనే రాజానగరం నియోజకవర్గం మొదటి స్థానం..!'

### స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషి ప్రశంసానీయం.. కూటమి నేతలు అడ్డాల శ్రీనివాస్, తెలగంశెట్టి శ్రీనివాస్..




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): వివిధ కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ రాష్ట్రంలోనే




రాజనగరం నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని, బాధితులకు సహాయం అందే విధంగా కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషి ప్రశంసనీయమని కోరుకొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు కమిటీ నాయకులు తెలగంశెట్టి శ్రీనివాసులు కొనియాడారు. రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గంలోని పలు గ్రామాల బాధితులకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. వాటిలో భాగంగా కోరుకొండ మండలం కాపవరం గ్రామానికి చెందిన పచ్చారి యశ్విక్ రామ్కి మంజూరు అయిన రూ. 41,048/- ల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అలాగే బూరుగుపూడి తదితర గ్రామాలలోని బాధితులకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు అడ్డాల శ్రీనివాస్, తెలగంశెట్టి శ్రీనివాస్, అడపా శ్రీనివాస్, ఎర్రంశెట్టి పోలారావు, జాజుల రాము, జాజుల గణేష్, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులు గడ్కరీ,అశ్విని వైష్ణవ్ లను కలిసిన ఎంపీ అర్వింద్

### పలు సమస్యలపై విన్నపాలు
### సానుకూలంగా స్పందించిన మంత్రులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ,అశ్విని వైష్ణవ్ లను వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్,జగిత్యాల జిల్లాలకు సంబంధించి పలు విజ్ఞప్తులను అందజేశారు.కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పిట్ లైన్ ల ఏర్పాటు,పార్లమెంట్ పరిధి గుండా పలు రైళ్ల పొడగింపులు,వందే భారత్ సహా పలు నూతన రైళ్ల మంజూరు,అయ్యప్ప



స్వాముల కొరకు కొల్లాంకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.అదేవిధంగా కేంద్ర జాతీయ రహదారులు,రవాణా శాఖ మంత్రి గడ్కరీ ని కలిసి జగిత్యాల జిల్లాలో ఎన్ హెచ్ 61,63 లలో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం,అంబారీపేట,అంతర్గాం గ్రామాల వద్ద



ఫ్లైఓవర్లు,అండర్ పాసుల నిర్మాణాలు చేపట్టాల్సిందిగా కోరారు.మంజూరుకు తక్షణమే మౌఖికంగా హామీ ఇచ్చి, సాంకేతికంగా మంజూరుకు తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రి దుర్గా దాస్ ఉయికే ను సైతం కలిసిన ఎంపీ జగిత్యాల జిల్లాలో బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు హై లెవెల్ బ్రిడ్జిని చేపట్టాలని కోరగా,గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మంత్రి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## వైద్యో నారాయణో హరిః' అన్న దానికి నిదర్శనంగా డాక్టర్ నవీన్

### కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ ఆసుపత్రిలో అరుదైన వైద్య చికిత్సలు
### కడుపులో నుండి బ్యాటరీని తొలగించి.. బాలుడి ప్రాణాలు కాపాడిన డాక్టర్ నవీన్



మంచిర్యాల డిసెంబర్ 10, నేటి శుభోదయ బ్యూరో: వైద్యో నారాయణో హరిః' అంటారు. వైద్యులు ఆ భగవంతుడితో సమానం అని అర్థం. ఎందుకంటే ప్రాణం పోసేది భగవంతుడు అయితే.. ఆ ప్రాణాలను కాపాడే శక్తి ఒక్క డాక్టర్‌కే ఉంటుంది. ఎవరైనా ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తిని కాపాడితే.. ఆ వైద్యులను బాధిత వ్యక్తులు దేవుడికంటే ఎక్కువగా కొలుస్తారు. అందుకు నిదర్శనమే ఈ సంఘటన.. మంచిర్యాల పట్టణానికి చెందిన ఇమీర్ అనే రెండు సంవత్సరాల బాలుడు ఆడుకుంటూ వాచ్ బ్యాటరీని నోట్లో పెట్టుకుని మింగాడు. దీంతో తల్లిదండ్రులు పలు దవాఖానలకు తీసుకెళ్లగా ప్రాణాపాయం వంటి సమస్యలు రావచ్చుని, వయసురీత్యా చిన్న బాబు అవ్వడంతో వైద్యం చేయడానికి కూడా వైద్యులు



ముందుకు రాలేక పోయారు. ఎవరూ కూడా చికిత్స అందించేందుకు ముందుకు రాలేదు.. అటువంటి సమయంలో మంచిర్యాలలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ నవీన్ ను బుధవారం సంప్రదించారు. బాబు పరిస్థితిని పూర్తిగా విశ్లేషించిన డాక్టర్ ఈ కఠిన పరిస్థితుల్లో అడ్మిట్ చేసుకొని వైద్యం కొనసాగించారు.. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఎండోస్కోపీ ద్వారా బాలుడు మింగిన వాచ్ బ్యాటరీని అత్యంత చాకచక్యంగా బాలుడు కడుపులోనున్న బ్యాటరీని బయటకి తీశారు, ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ మాట్లాడుతూ.. పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని బ్యాటరీలు కడుపులో ఉండడం వల్ల ఆసిడ్ ను రిలీజ్ చేస్తాయని దాని కారణంగా కడుపులో సమస్యలు తలెత్తుతాయని ఒక్కోసారి ఇన్ఫెక్షన్ అయి రిస్క్ అవకాశాలు కూడా ఉన్నాయని అందుకే బ్యాటరీని త్వరగా తొలగించమని తెలిపారు.. ప్రస్తుతం బాబు పూర్తిగా కోలుకొని మాములు స్థితికి ఉన్నాడని తెలిపారు.. గతంలో ఓ బాలుడు పిన్నీస్ మింగితే కూడా తీసుకురావడం జరిగింది చాకచక్యంగా పిన్నీస్ తీసి బాబు ప్రాణాలు కాపాడమని.. ఓ వృద్ధురాలు గొంతులో మటన్ బొక్క ఇరుక్కుంటే ఊపిరాడని పరిస్థితిలో నా దగ్గరికి వచ్చారని క్షేమంగా గొంతులోని బొక్క తీసేసి ఆ తల్లిని క్షేమంగా ఇంటికి పంపించామని తెలిపారు.. బాబు ప్రాణాలు కాపాడిన డాక్టర్ నవీన్ కు, దవాఖాన సిబ్బందికి ఆ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వైద్యుడిని ప్రాణం పోసిన దేవుడిగా పోలుస్తూ కీర్తిస్తున్నారు. 'వైద్యో నారాయణో హరిః' అన్న దానికి నిదర్శనంగా నిలిచారని కొనియాడుతున్నారు..

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఇంటర్నల్ ఎగ్జామ్ సెంటర్ ను తనిఖీ చేసిన వైస్ ఛాన్సలర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాల నందు మొదటి సంవత్సర ఇంజనీరింగ్ ఇంటర్నల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.ఈ నేపథ్యంలో తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరి రావు రిజిస్ట్రార్ ఎం.యాదగిరి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.ఆరతి పరీక్ష విభాగాలను తనిఖీ చేయడం జరిగింది.విద్యార్థులు ఏకగ్రతతో చదివి ఉత్తమ మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో తీసుకున్నారు పరీక్షలను



పారదర్శకంగా నిర్వహించాలని ప్రిన్సిపాల్ సి.హెచ్.ఆరతికి సూచించారు.ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే.సంపత్ కుమార్ ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు నందిని,అతిక్‌సుల్తాన్ గోరి,భ్రమరాంబిక, నీలిమ, ఇంజనీరింగ్ కళాశాల పార్ట్ టైం లెక్చరర్స్ వినాయక్, సంతోష్ రెడ్డి,గణేష్,నిలిన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం






పులిచెర్ల, డిసెంబర్ 10,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం కల్లూరులో బుధవారం తిరుపతికి చెందిన అమర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో 90 మందికి. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి. సంపూర్ణ ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు లెక్కల ధనుంజయ నాయుడు, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, బండ్ల రమేష్అన్వర్ భాష, సర్దార్, యుగంధర్, మహేష్, మునిరత్నం, నూర్ భాషా వైద్యులు గాంధీ, కిరణ్మయి, మార్కెటింగ్ అసోసియేట్ ప్రశాంత్, క్యాంప్ అసోసియేట్ హేమ కుమార్, లోకేష్, స్టాప్ నర్సులు. పాల్గొన్నారు.

## పిండిపోలు గ్రామం అభివృద్ధి చెందాలంటే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద పార్టీలతోనే సాధ్యం: ఆరెంపుల కేతమ్మ




తిరుమలాయపాలెం డిసెంబర్ 10 (నేటి శుభోదయ): పిండిపోలు గ్రామం అభివృద్ధి చెందాలంటే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద పార్టీలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ల పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆరెంపుల కేతమ్మ "కత్తెర" గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కష్టపడి పనిచేసే వారికి ప్రజలు పట్టం కట్టాలని ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే వారికి ఓటు వేసి గెలిపించాలన్నారు. మీ యొక్క అమూల్యమైన ఓటుని "కత్తెర "గుర్తుపైన వేసి నన్ను గెలిపిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## అడ్వకేట్ మల్లెల భాస్కర్ ను హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా గెలిపించండి

### ఆర్మూర్ బార్ అసోసియేషన్ ను కలిసి ఓటు అభ్యర్థించిన - అడ్వకేట్ భాస్కర్.
### అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ నిర్మాణం చేయాలి - బార్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: బుధవారం ఆర్మూర్ పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కుల శ్రీధర్,ప్రధాన కార్యదర్శి జేసు అనిల్,కోశాధికారి చైతన్య ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బార్ సభ్యులను కలిసి ఈ జనవరి 30న జరగనున్న తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ల ఎన్నికపై జరుగుతున్న ప్రచారంలో భాగంగా ఆర్మూర్ బార్ అసోసియేషన్ కలిసి మెంబర్గా ఎన్నుకోవాలని ఓటు అభ్యర్థించిన అడ్వకేట్ భాస్కర్ మల్లెల.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా సుదీర్ఘంగా న్యాయవాద వృత్తిలో ఉంటూ జి సి జి ఏ బి పి డి జె లాంటి అన్ని ఉన్నతమైన పరీక్షలకు ఉచితంగా కోచింగ్ను ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.దానితోపాటు అనేక సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం జరిగింది.న్యాయవాదుల హక్కుల కొరకు వారి సంరక్షణ కొరకు చట్టాల రూపకల్పనలో కీలకమైనటువంటి బాధ్యతను కలిగి ఉన్నటువంటి నాకు మీ అమూల్యమైనటువంటి మొదటి ప్రాధాన్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఎ ఆర్ సి రిసోర్స్ పర్సన్ శ్రీధర్ బట్టు,బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు జి జి రామ్,తెడ్డు నర్సయ్య,గంటా విప్లవ్ కిరణ్,శ్యామ్,రాజేందర్,గణేష్,బేతు జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేషనల్ వాలీబాల్ మరియు బీచ్ వాలీబాల్ కు సెలెక్ట్ అయిన విద్యార్థినికి ఆర్థిక సహాయం..!

### నిరుపేద విద్యార్థినికి సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్న అధ్యాపకులు..!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): ఇటీవల జరిగిన అండర్ 17 వాలీబాల్ జాతీయ స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన గాడాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని రోజ్లికు ఇటీవల పితృ వియోగం జరిగినటువంటి విషయం విధితమే, ఇటీవల జాతీయ స్థాయిలో వాలీబాల్ గేమ్ ఆడుతున్న సందర్భంలో తండ్రి మరణం జీర్ణించుకోలేని రోజ్లి, తండ్రి మరణానికి





కోరుకొండ మండల జోన్ వ్యాయామ ఉపాధ్యాయులందరూ కలిసి 18000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, ఈ సందర్భంగా కుమార్తె రోజులినీ కి ప్రతి వ్యాయామ ఉపాధ్యాయుడు భవిష్యత్తులో తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ లీడర్ ఏ డి ప్రసాద్ ఆధ్వర్యంలో కోరుకొండ మండల వ్యాయామ ఉపాధ్యాయుల కోఆర్డినేటర్ జగదీష్, గోకవరం మండల వ్యాయామ ఉపాధ్యాయుల గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల వ్యాయామ ఉపాధ్యాయులు మల్లికార్జున రావు, గణేష్, నాగేశ్వరరావు, కె. సత్యనారాయణ, ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

## శామీర్‌పేట్‌లో గంజాయి పట్టివేత




శామీర్‌పేట్, డిసెంబర్ 10:(నేటి శుభోదయ): శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూముకుంట స్పోర్ట్స్ స్కూల్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో 1 కిలో 980 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన శుభోమ్ జెనా (23) అనే యువకుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా గంజాయి లభించినట్లు ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు ఒడిశా రాష్ట్రానికి చెందినవాడిగా, ప్రస్తుతం తూముకుంట బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్నాడని చెప్పారు. ఒడిశాలోని సిద్ధాంత్ చౌధరి అలియాస్ బబ్లూ వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో అధిక ధరకు విక్రయించడానికి ప్రయత్నించినట్లు పోలీస్ విచారణలో ఒప్పుకున్నాడన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు శామీర్‌పేట్ పోలీస్ లు తెలిపారు.
10ఎస్ ఎమ్ పి టి 4 గంజాయి నిందితునితో షామీర్పేట పోలీసులు

నేటి శుభోదయ
జనరల్ న్యూస్
గురువారం - 11 - డిసెంబర్ - 2025

## తిరుమల తిరుపతి గోశాలకు పశుగ్రాశాన్ని తరలించిన

### - జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



నేటిశుభోదయ-గోకవరం.: తిరుమల తిరుపతి గోశాలకు పసుగ్రాశాన్ని సమకూర్చడానికి రైతులు, ప్రజాలు ముందుకు రావాలని జగ్గంపేట శాసనసభ్యుడు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గోకవరం మండలంలో రైతులు సేకరించిన ఎండి పశుగ్రాశాన్ని తిరుమల తిరుపతి దేవస్థాన గోశాలకు జగ్గంపేట ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తరలించారు . పశు గ్రాసంతో కూడిన 12 లారీలు తిరుపతి గోశాలకు జ్యోతుల నెహ్రూ ఈ లారీలకు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ. శ్రీనివాస సేవా ట్రస్ట్, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పశుగ్రాసాన్ని సేకరిస్తున్నామని, గత వారంలో కొన్ని లారీల పశుగ్రాసాన్ని తరలించామని , లారీలు క్షేమంగా తిరుపతి చేరుకోవడం జరిగిందని, అదేవిధంగా ఈ 12 లారీలు కూడా శ్రీనివాసుని దయతో తిరుపతి క్షేమంగా చేరుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో రైతులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావడం, అదే విధంగా ఆయిల్ మాత్రమే తీసుకొని లారీ యజమానులు పశుగ్రాసాన్ని తిరుపతి చేరుస్తున్నారని వీరందరికి శ్రీ వెంకటేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉంగరాల రాము గోకవరం మండల సొసైటీ చైర్మన్ సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ ,తంటికొండ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, పాలూరి బోసిబాబు, బద్దిరెడ్డి బాబి, దాసరి సీతారామకృష్ణ, గునిపే భరత్, కోట సత్యవతి, గళ్ళ రాము, నాగం వెంకటపతి,పైలా శ్రీనివాసరావు, బద్దిరెడ్డి రవి,ఎస్ బాబు, బొట్టా రామకృష్ణ, పోసిన ప్రసాద్, సిద్ధ పవన్ కుమార్, గుండా శివప్రసాద్, కోనా శివ నాయుడు పాల్గొన్నార?

## కిసాన్ షాపింగ్ మాల్ 12వ బ్రాంచ్ మెదక్ లో ప్రారంభించిన ప్రముఖ సినీనటి అనసూయ భరద్వాజ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: మెదక్ పట్టణంలో కిసాన్ గ్రూప్ తన12వ షాపింగ్ మాల్‌ను ఘనంగా ప్రారంభించింది.ప్రారంభోత్సవాన్ని ప్రముఖ సినీ నటి అనసూయ భరద్వాజ్ చేతుల మీదుగా వైభవంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాల్ అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో కిసాన్ గ్రూప్ చైర్మన్,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్,మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నార.ప్రముఖ సినీనటి అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ:"కిసాన్ మాల్‌లోని తాజా ఫ్యాషన్ కలెక్షన్లు,విశాలమైన





షాపింగ్ స్పేస్,కుటుంబం మొత్తం కోసం అందుబాటులో ఉన్న విభిన్న విభాగాలు నాకు చాలా నచ్చాయి.ప్రారంభోత్సవం చేయడం చాలా సంతోషంగా ఉంది.మెదక్ ప్రజలకు ఇక్కడ అద్భుతమైన షాపింగ్ అనుభవం లభించనుంది"అని అన్నారు.కిసాన్ గ్రూప్ చైర్మన్,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ: "మేము మెదక్ ప్రజల అభిరుచులు,డిమాండ్‌ను



పరిగణలోకి తీసుకుని కిసాన్ మాల్‌ను రూపొందించాము. నాణ్యత,స్టైల్, వినియోగదారుల సంతృప్తి మా ప్రధాన లక్ష్యాలు.ఈ మాల్ ప్రారంభం ద్వారా స్థానిక వాణిజ్యం,ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయని నమ్మకం.మేము భవిష్యత్తులో మరిన్ని సేవలను కూడా అందించడానికి సిద్ధంగా ఉన్నాము" అన్నారు.ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజల ప్రతిస్పందన:ప్రారంభ రోజునే మాల్‌కు భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు.కుటుంబాలతో వచ్చిన ప్రజలు విభాగాల వారీగా ఏర్పాటు చేసిన కొత్త కలెక్షన్లు,ఆధునిక షాపింగ్ స్పేస్‌ను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.కిసాన్ మేనేజ్‌మెంట్ తెలిపిన వివరాల ప్రకారం,ఈ మాల్ మెదక్ వాణిజ్య,సేవా రంగానికి కొత్త ఊపును తీసుకురావడమే కాక,భవిష్యత్తులో మరిన్ని సేవలను విస్తరించనుంది.

## డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం





చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం విచ్చేసి, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవుడు స్వతంత్రంగా జీవించి, తన మనుగడ కాపాడుకోవడానికి మానవ హక్కులు ఊతమిస్తాయన్నారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్షకు గురికాకుండా సమాన హక్కులతో జీవించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1948 డిసెంబర్ 10 న పారిస్ వేదికగా ప్రపంచంలోని దేశాలన్నీ ఓ ఒప్పందంపై సంతకం చేసినప్పటి నుండి డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్. అప్పనమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత ప్రజలకు ఆరు ప్రాథమిక హక్కులను ప్రసాదించడం జరిగిందన్నారు. ఆ హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరులు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డా. వై. పద్మ, డా. కె. శకుంతల, జి. హారతి, కే. శైలజ, ఆర్. మౌనిక, బి. శ్రీనివాస్ రావు, ఎన్. ఆనంద్, కె. కీర్తి, ఆర్. కిరణ్మయి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కి 50 రగ్గులు వితరణ




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు చలికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని స్థానిక జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ బుధవారం నాడు 50 రగ్గులను ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి సమక్షంలో అందజేశారు. ఏజెన్సీ మన్యంలో చలి రోజురోజుకు ఉధృతం కావడంతో ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన రోగులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితిని ట్రస్ట్ చైర్మన్ కు సూపర్డెంట్ వివరించగా జమాల్ ఖాన్ రగ్గులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి రియాజ్, పి సాల్మన్ రాజు, ట్రస్ట్ సభ్యులు నటరాజ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్ణీత సమయానికి పూర్తి కావాలి

### నాణ్యతలో రాజీ పడొద్దు
### సమస్యలు ఎప్పటికప్పుడు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలి
### సంబంధిత అధికారులు వాటిని వెంటనే పరిష్కరించాలి
### మధిర మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అన్ని నిర్ణత





సమయానికి పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన మధిర క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపాలిటీకి సంబంధించిన అభివృద్ధి



పనుల ప్రగతిపై వివిధ శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కింది స్థాయిలో పనిచేసే అధికారులు సమస్యలను ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలి. ఉన్నతాధికారులు వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను క్వాలిటీ అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎప్పుడు మొదలుపెట్టారు? ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి? నిర్ణీత సమయానికి పనులు పూర్తి కావాలంటే ఏ తరహాలో మున్సిపల్ అధికారులు,



కాంట్రాక్టర్ స్పందించాల్సిన తీరుపై డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని ఎప్పటికప్పుడు థర్డ్ పార్టీ ఏజెన్సీతో క్వాలిటీ చెక్ జరగాలని మున్సిపల్ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనుల్లో అలస్యం జరిగితే ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు ఉంటాయని ఆ పరిస్థితి ఏర్పడవద్దని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మధిర మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన నూతన భవన నమూనాలను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ క్రమంలో స్థానికులు మంచి నీరు, వాహనాల రాకపోకల విషయంలో ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఒకవైపు మరోవైపు వేగంగా నాణ్యతతో పనులు చేపట్టేందుకు మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ వారి సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మున్సిపల్ వార్డుల వారీగా పరిస్థితిని డిప్యూటీ సీఎం సమీక్షించారు. నిర్లక్ష్యంగా ఉంటే కఠిన నిర్ణయాలు కూడాఉంటాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# గుడ్లవల్లేరు మండలంలో రూ.1.50 కోట్ల నిధులతో..
# రోడ్ల అభివృద్ధి పనులుప్రారంభించిన

### -ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్

- ●గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.11 కోట్ల పంచాయతీ నిధులు మంజూరు: ఎమ్మెల్యే రాము
- ●ప్రజలందరి తరపున పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు చెబుతున్నా: ఎమ్మెల్యే రాము
- ●అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
- ●పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్
- ●మా నియోజకవర్గంలో రోడ్ల సమస్య పరిష్కరించిన...ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు: కృష్ణ ప్రసాద్



గుడ్లవల్లేరు, డిసెంబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గత ప్రభుత్వ విధ్వంస పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు



గుడివాడ, పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోనీ కూటమి ప్రభుత్వంసంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో రూ.1.50 కోట్ల ఎన్ఆర్జిఎస్ నిధులతో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులను గుడివాడ, పెడన ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ముందుగా మండలంలోని వేమవరం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్డును ఎమ్మెల్యేలు ప్రారంభించారు.అనంతరం గుడ్లవల్లేరు, గూడూరు మండలాలను కలుపుతూ రూ.1.31 కోట్లతో నిర్మించే వేమవరం - నాగారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యేలు రాము, కృష్ణ ప్రసాద్ భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రోడ్ల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేలకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి 11కోట్ల పంచాయతీ నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము పంపిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నియోజకవర్గంలో దశాబ్దాలుగా పరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రజల మంచి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పాలనలో మనందరం కలిసి నడుద్దామని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ అభివృద్ధికి నాకు తోడుగా నిలుస్తున్న పొరుగు నియోజకవర్గాల శాసనసభ్యులు నాకు ఆత్మీయ మిత్రులైన వసంత కృష్ణ ప్రసాద్, కుమార్ రాజాలకు ఎమ్మెల్యే రాము కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా ఎక్కడా కనబడలేదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. వైసిపి పాలనలో గ్రామాలు అంతులేని నిర్లక్ష్యానికి గురైతే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామాలు ప్రగతి పథంలోకి వెలుతు, రోడ్ల యొక్క రూపురేఖలు మారుతున్నాయన్నారు. మా నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న రోడ్డు సమస్యను పరిష్కరించిన మిత్రుడు ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు చెబుతున్నానని సభా వేదికగా ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవి,గూడూరు మండలం %ణజ% చైర్మన్ పోతాన స్వామి,కూటమి నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, అడుసుమిల్లి చిట్టిబాబు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, కొడాలి రామరాజు, బెల్లంకొండ ఏడుకొండలు, కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, కాగిత నరేంద్ర,నాగేశ్వరరావు, అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, కుప్పినేని శేషవాని,దివ్య చౌదరి, అడపా బాబి,రంగబాబు, పెన్నేరు రమేష్, బాలాజీ, శివ రాజేష్, అట్లూరి స్వరూప్, సర్పంచ్ మన్యం పద్మావతి, పార్టీ అధ్యక్షులు అంకాలరావు, కొండబాబు, మాధవ, అమీన్, గౌరీ, నరసింహారావు, నాగార్జున, కాగిత శ్రీను,ఆర్ అండ్ బి %ణ.జు% రవి, ఏ.ఈ నాగేశ్వరరావు పలువురు కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ
## వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో పాల్గొన్న మాజీమంత్రి కొడాలి నాని

### గవర్నర్ కు అందించే వినతిపత్రంలో సంతకం చేసిన కొడాలి నాని.
### మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ పై వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల ఉద్యమానికి అనూహ్య స్పందన
### సంతకాల వినతి పత్రాలను జిల్లా కార్యాలయం కు పంపించే కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించిన నాని



గుడివాడ, డిసెంబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గుడివాడ నియోజకవర్గం లో సేకరించిన కోటి సంతకాల ప్రతులను జిల్లా పార్టీకి పంపే కార్యక్రమం లింగవరం కే కన్వెన్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కొడాలి నాని కోటి సంతకాల ప్రతులు వ్యాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల తో మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలో మంజూరు చేశారన్నారు. వీటిలో ఐదు కళాశాలలను ప్రారంభోత్సవం చేశారని, మరో ఐదు కళాశాలల పూర్తి చేయడం జరిగిందని, వాటిని 2024 ఎన్నికల్లో సందర్భంగా ప్రారంభించలేదని ఎన్నికల అనంతరం ప్రారంభిద్దామని వాయిదా వేసినట్లు కొడాలి నాని చెప్పారు. కళాశాలలకు అనుసంధానంగా ఆసుపత్రులు కూడా ఏర్పాటు చేసి ప్రారంభిద్దామని చర్యలకు తీసుకోగా వీటిని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడటం దుర్మార్గమైన చర్యగా కొడాలి నాని పేర్కొన్నారు. వీటిని అడ్డుకోవడానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక విధాలుగా ప్రజల తరఫున, ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి కోటి సంతకాలు సేకరించే కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలిపారన్నారు. ఈనెల 17వ తారీఖున కోటి సంతకాల ప్రతులను వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్కు అందజేస్తామని కొడాలి నాని తెలిపారు. ఇప్పటికైనా చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేసే విషయంలో పునరా ఆలోచన చేయాలని కొడాలి నాని సూచించారు. ఆరు నెలల క్రితం హార్ట్ సర్జరీ జరిగింది వైద్యుల సూచనల మేరకు విశ్రాంతిలో ఉన్నాను ప్రస్తుతం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా మరో ఆరు నెలల తర్వాత ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటాను కుటమి ప్రభుత్వ అవకతవకలు, అక్రమాలు, వేధింపులు, అరాచకాలపై... వైసిపి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతాను తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ ,పట్టణ అధ్యక్షులు గొర్ల శీను, పాలేటి చంటి, జిల్లా అధికార ప్రతినిధి ఎం.వి నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మెండా కిరణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్ట జాన్ విక్టర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం, యువజన విభాగం అధ్యక్షులు మెరుగు మాల కాళీ, ఎంపీపీ పెయ్యల ఆదాము, గోళ్ళ రామకృష్ణ, తోట నాగరాజు, కందుల నాగరాజు, బాజీ, అద్దెపల్లి పురుషోత్తం, షేక్ సయ్యద్, అడబాల అప్పారావు, అల్లం రామ్మోహన్, చింతాడి నాగూర్, కోటప్రోలు నాగు, దేశయరెడ్డి రామ్మోహన్ రెడ్డి, లోయ రాజేష్, సింహాద్రి రాంబాబు, ఆగస్త్య కృష్ణమోహన్, రమణ కుమార్, దుడ్డు చిన్న, జ్యోతుల సత్యవేణి, మాదాసు వెంకటలక్ష్మి, రమిజా, హారిక, సంధ్య, సునీత, మరియు గుడివాడ, నందివాడ మరియు గుడ్లవల్లేరు మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఘనంగా శ్రీనివాస్ కి సన్మానం



నేటిశుభోదయ–గోకవరం.: మండల కేంద్రమైన గోకవరం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మెడికల్ విభాగంలో నియమితులైన నామ శ్రీనివాసుని పూలమాలలు సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికలే లక్ష్యం

## పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



మంథని, డిసెంబర్–10 నేటి శుభోదయ : మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, మంథని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ....పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జ్ లు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు, ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా పెట్టాలని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి. చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ బి. రాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు జరిగే ప్రాంతాలలో పోలింగ్ బూతులను పర్యవేక్షించిన పోలీసు కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 10 నేటి శుభోదయ: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే బోధన్ డివిజన్ పరిధిలోని పోలింగ్ బూతులను బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్బంగా ప్రధానంగా బోధన్ మండలంలోని సాలూరా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను,సాలురా మండలం లోని జాడి జమాల్‌పూర్,సాలూరా క్యాంప్,సాలూరా పోలింగ్ కేంద్రాలను,కౌంటింగ్ సన్నాహాలు ఎలా జరుగుతున్నాయో సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ బూతులకు సంబంధించినటువంటి అధికారులతో మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది.ఈ క్రమంలో బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ లలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు,భద్రత ఏర్పాట్లను





పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు,ప్రజా శాంతిభద్రతల పరిరక్షణపై సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు,గుంపులుగా తిరగడం, ప్రలోభాలు,బెదిరింపులకు తావు లేకుండా కట్టుదిట్టమైన పహారా నిర్వహించాలనీ తెలిపారు.అధిక ప్రాధాన్యత గల,సున్నిత పోలింగ్ స్టేషన్లలో అదనపు సిబ్బందిని నియమించిన నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలి అని సూచించారు.పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉన్నందున,నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు.ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని ఆదేశించారు.ప్రజలు ధైర్యంగా,భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సిబ్బంది మర్యాదపూర్వకంగా,అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రజలు నిరభ్యంతరంగా ఓటు వేయాలని తెలిపారు.ఈ సందర్బంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్,బోధన్ ఎస్.హెచ్.ఓ వెంకట్ నారాయణ,రూరల్ ఎస్.ఐ మచ్చేందేర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ లో పదివేల మందికి పదోన్నతులు

## - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



మంగళగిరి, డిసెంబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు.పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పానన్నారు.పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించాను. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతులు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలి. శశిభూషణ్ కుమార్, కృష్ణతేజ, వెంకటకృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉంది" అని పవన్ అన్నారు.

# హామీల అమలకై 12 న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేద్దాం - సీఐటీయూ




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు సిఐటియు ముఖ్య నాయకుల సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్ పాల్గొని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేద గర్భిణీలు. బాలింతలు. చిన్నపిల్లలకు అంగన్వాడి వర్కర్లు.హెల్పర్లు.మినీ వర్కర్లు. అనేక సేవలు అందిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వాడిలకి వేతనాలు పెంపు తదితర సమస్యలు పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్లో 42 రోజులు పాటు చరిత్రత్మక సమ్మె నిర్వహించాము. ఇప్పుడున్నటువంటి కూటమి నాయకులు సమ్మె టెంట్లు దగ్గరకు వచ్చి అంగన్వాడీ కార్మికులందరికీ కూడా మా కూటమి ప్రభుత్వం అధికారంకు వస్తే ఆదుకుంటామని అన్నారు . సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడిలకు వేతనాలు పెంచుతామని. ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదు. రాష్ట్రంలో ఇటీవల 4687 మినీ సెంటర్లు మెయిన్ సెంట్రల్ కు మారుస్తూ జీవో ఇచ్చారు. ఇంకా 1810 మినీ సెంటర్లో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్ గా మార్చలేదు. కొంతమంది మినీ వర్కర్లకు పదోతరగతి పాసైన మెయిన్ సెంటర్ గ అప్ గ్రేడ్ చేయలేదు. గ్రాడ్యూటీ జీవో నెంబర్ 8ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గైడ్లైన్స్ రూపొందించలేదు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. హెల్పర్ల ప్రమోషన్లు రాజకీయం జోక్యం వలన అర్హతకు ప్రమోషన్లు రావడం లేదు. సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పని చేయనందువలన పేస్ యాప్. ఆన్లైన్ వర్క్ చేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. అన్ని యాప్ లు కలిపి ఒక యాప్ గా మార్చాలి. ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలి. సెంటర్ నిర్వహణకు 5 జి ఫోన్లు ఇవ్వాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. అనేక సమస్యలతో ఈ నెల 12న చింతూరు ఐటీడీఏ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటది ధర్నాకి చింతూరు. విఆర్ పురం.కూనవరం. ఎటపాక. మండలాల్లో ఉన్నటువంటి అంగన్వాడీ వర్కర్లు.హెల్పర్లు . మినీ వర్కర్లు. ఆయాలు. అందరు కూడా ఈ ధర్నా కీ వచ్చి జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కో కన్వీనర్ కారం సుబ్బారావు. నాయకులు కుంజా శ్రీను. ధర్మల వీరభద్రం. ముర్రం భద్రయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి... ఆపదలో సాపదలో అండగా ఉంటా

పాలకుడిగా కాదు...
సేవకుడిగా పనిచేస్తా

గ్రామంలో కనీస సౌకర్యాలు
కల్పించేందుకు కృషి

ప్రజా సమస్యలు తీర్చేందుకు
నిరంతరం కృషి చేస్తా

ప్రజలకు అందుబాటులో ఉండే
నాయకులను ఎన్నుకోండి

బ్యాట్ గుర్తుకు ఓటు వేసి
సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి

ముకునూర్ గ్రామ కాంగ్రెస్
సర్పంచ్ అభ్యర్థి సన్నాయిల
శిల్ప - ప్రేమాకర్

ముకునూర్ లో కాంగ్రెస్
సర్పంచ్ అభ్యర్థి మద్దతుగా
ఇంటింటా ప్రచారం



ఇబ్రహీంపట్నం( నేటి శుభోదయ) ప్రతినిధి డిసెంబర్ 10: తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ముకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సన్నాయిల శిల్ప - ప్రేమాకర్ గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్థానని హామీ ఇచ్చారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సన్నాయిల శిల్ప - ప్రేమాకర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బ్యాటు గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ... మండలంలోని ముకునూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకుడిగా సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అంగన్వాడి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలను మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసి, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు, యువకులకు క్రీడలు, వృత్తివిద్య కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తానన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తానని అన్నారు. వర్షాకాలంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి.. బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రొంపిచర్లలో వాటర్ షెడ్ వారోత్సవాలు



పులిచెర్ల, డిసెంబర్ 10,(నేటి శుభోదయ) : రొంపిచర్ల లో బుధవారం వాటర్ షెడ్ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ తేజస్విని వాటర్ షెడ్ లక్ష్యాలు ప్రయోజనాలు, రైతులకు లభించే వ్యవసాయ పరికరాలు, నీటి నిల్వ వలన కలిగే. ఉపయోగాలు తదితర వాటిపై రైతులకు సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. మధుసూదన్ రెడ్డి, టెక్నికల్ ఆఫీసర్స్ దొరై రాజ్, షబీర్, జియాలజిస్ట్ ఉమ రైతులు పాల్గొన్నారు.



# అన్నం సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమలో పాల్గొన్న జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత పుట్టినరోజు సందర్భంగా అన్నం సేవ ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు . మతి స్థిమితం లేని అనాథల మధ్య తన బర్త్ డే వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు . అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు . భవిష్యత్తు లో ఏదైనా అవసరం ఉన్నప్పుడు తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో రాజ్యాతండ మాజీ సర్పంచ్ మూడ్ సురేష్ , సేవాసమితి సమితి ఫౌండర్ శ్రీ అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



# నెగటివ్ వద్దు

## పాజిటివ్ ఆలోచనలతో పనిచేయండి
## ప్రభుత్వ ఆదేశాలు ఎలా అమలు చేయాలో చూడాలి
## పని, ఫలితమే కాదు, అధికారుల వ్యవహార శైలీ బాగుండాలి
## హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు



అమరావతి, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి , నేటి శుభోదయ , ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో వారిని ప్రేరేపించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు సూచనలు చేశారు. అధికారులు ఎవరూ ప్రతికూల ఆలోచనలు చేయవద్దన్నారు. ఏ పని చెప్పినా, ఏ కార్యక్రమం తలపెట్టినా కొందరు ప్రతికూల ఆలోచనలు చేస్తున్నారని, ఎలా ఆ పనిచేయకుండా ఉండాలి అనే విధంగా కొంతమంది ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ పద్ధతిని విడనాడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒక కార్యక్రమం తలపెట్టినా, ఒక ఆదేశం ఇచ్చినా సానుకూలంగా తీసుకుని దాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వంలో ఏ స్థాయిలో అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. "చాలా మంది అధికారులు ఎంతో అద్భుతంగా పనిచేస్తారు. మంచి




ఫలితాలు చూపిస్తారు అయితే వారి వ్యవహార శైలి, అనుసరించే విధానం కూడా బాగుండాలి. ప్రజలు, అర్జీదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఎంత మంచి ఫలితం సాధించినా ఆ అధికారి ప్రవర్తన కూడా కూడా ముఖ్యమే" అని సీఎం అన్నారు. "ప్రభుత్వంలో అనేక శాఖల్లో 18 నెలల్లో చాలా మార్పులు తెచ్చాం. అయితే దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉంది. ఈ రెండు శాఖలు ఇంకా పికప్ అవ్వాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత తిరుమల శ్రీవారి ఆలయంలో అనేక మార్పులు తెచ్చాం. ఆ తరహా మార్పులు దేవాదాయ శాఖలోని ప్రతి దేవాలయంలో రావాలి. ప్రభుత్వ శాఖల్లో ప్రతి సేవ ఆన్ లైన్‌లో పొందే పరిస్థితి రావాలి. అన్ని సేవలు ఆన్ లైన్‌లో రావడానికి జనవరి 15 డెడ్ లైన్. దానికి అవసరమైన కసరత్తు పూర్తి చేసి ఆన్ లైన్ సేవలు అందుబాటులో ఉంచాలి"అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో ప్రజల మనసులు గెలుస్తున్న సర్పంచ్ అభ్యర్థి కారడి భవానీ వెంకటేష్





నేటి శుభోదయ వికారాబాద్ 10 డిసెంబర్ : చేవెళ్ల మండలంలోని ఆలూరు గ్రామం లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారడి భవానీ






వెంకటేష్ గారు, ఇప్పటికే తన సామాజిక సేవలతో గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వారు గతంలో చేసిన ముఖ్యమైన సేవలలో: ప్రభుత్వ హాస్పిటల్‌కి బోర్ వేయించి నీటి సమస్య పరిష్కారం యువత కోసం క్రీడా పోటీలు నిర్వహణ సొంత ఖర్చుతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు వృద్ధులు, మహిళలకు సహాయ కార్యక్రమాలు ఈ కారణంగా గ్రామంలో యువత నుండి పెద్దల వరకు ఆయనకు బ్రహ్మ రథం పడుతున్నారు. అభివృద్ధి, సేవాభావంతో కూడిన నాయకత్వం కోసం గ్రామ ప్రజలు కారడి భవానీ వెంకటేష్ గారిపైనే ఆశలు పెట్టుకున్నట్టు తెలుస్తోంది.

## తప్పుడు ఆరోపణలు చేసిన వారు ఆధారాలు చూపాలని షోకాజ్ నోటీసులు..

### పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి: మియాపూర్ లోని బస్ బాడీ వద్ద గల కాళీ మాత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు అవకతవకలకు పాల్పడుతున్నాడని తప్పుడు ప్రచారం చేస్తున్న టి. సంతోష్ రెడ్డి, మాజీ పూజారి బి. సందీప్, జి. శ్రావణ్ కుమార్, గోపాల్, సాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు శ్రీ కనకదుర్గమ్మ కాళీ మాత టెంపుల్ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము 2022 సంవత్సర%శీ% నుండి ఆర్. కృష్ణ గౌడ్ కమిటీ అధ్యక్షుడు గా ఉన్నారని, మేము ఆలయానికి సంబంధించిన అన్ని లావాదేవీలు చట్టబద్ధంగానే చేశామని తెలిపారు. పాత కమిటీ లో ఉన్న సభ్యులు భక్తులు ఇచ్చిన విరాళాలను పక్కదారి పట్టించిందనీ, ఓ భక్తుడు అందజేసిన వెండి కిరీటం సందీప్ అనే పూజారి ఇంట్లో పెట్టుకున్నాడని అతనే ఒప్పుకున్నట్లు తెలిపారు. శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి 14 లక్షలకు సంబంధించి లెక్కలు చూపాలని, కమిటీలో లేనీ సాయి అనే వ్యక్తి నీ ఆలయ%శీ% లోకి ఎలా రానిచ్చారనీ ప్రశ్నించారు. వాళ్ళు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పకపోతే కోటి రూపాయల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే వారి పై సైబరాబాద్ సీపీ, డీసీపీ, ఎసిపి, సి ఐ లకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. వాళ్ళ ప్రవర్తన నచ్చక కమిటీని నుండి తొలిగించగా ఆలయ పూజారి సందీప్ తన జీవనాధారం పోయిందనీ, తనని పూజారిగా పెట్టుకోవాలని కోర్టుకు వెళ్లాడని పై కోర్టు కొట్టేస్తే జిల్లా కోర్టు కు వెళ్లడం జరిగిందనీ తెలిపారు. ఆలయానికి సంబంధించిన నగలు, డబ్బులు బ్యాంక్ అకౌంట్ తీసి అందులో భద్రపరిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్. కృష్ణ గౌడ్, జనరల్ సెక్రటరీ ఏకాంత్ గౌడ్, జాయింట్ సెక్రటరీ పాపి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టి.రామచందర్, పూజారి మనోజ్ కుమార్ పాఠక్, కమిటీ సభ్యులు రేఖా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొప్పలపూడి వినోద్ చౌదరి జన్మదిన వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన పి ఎ సి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్, డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లు




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: బుధవారం రోజున మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లు వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి



వినోద్ చౌదరిని శాలువలతో సత్కరించి ఆయనచే కేక్ కట్ చేయించి పుష్ప గుచ్ఛంలను అందించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, మధు సుధన్ రెడ్డి, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ లు దొప్పలపూడి వినోద్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. అనంతరం మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ లో నాగ సాయిబాబా ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ చౌదరి మాట్లాడుతూ.. నా పుట్టిన రోజు సందర్భంగా నన్ను ఆశీర్వదించిన పెద్దలు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ శ్రీకాంత్ లకి ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ లకి ఫౌండేషన్ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్ నేటి శుభోదయ: ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చొరవ చూపుతున్నానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రూ 48 లక్షల వ్యయంతో మైలార్ దేవ్ పల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్మశాన వాటిక వద్ద నిర్మించనున్న సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే తమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధిలో తీర్చిదిద్దడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులూ ఇదిగో మా మేనిఫెస్టో




కారేపల్లి, నేటి శుభోదయ ::: బొగ్గుగనుల పుట్టినిల్లు అయిన



మా పంచాయతీ - మా మేనిఫెస్టో

మా గ్రామపంచాయతీ : సింగరేణి ఉరఫ్ కారేపల్లి

సింగరేణి గ్రామపంచాయతీకి సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులకు

సింగరేణి గ్రామ ప్రజల మేనిఫెస్టో...

ఈ ఎన్నికలలో మీరు సింగరేణి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైతే మా గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఈ క్రింది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ......

మా సమస్యలతో కూడిన మా పంచాయతీ - మా మేనిఫెస్టో ను మీదృష్టికి తీసుకు వస్తున్నాం... మీరు గెలిచిన తర్వాత మా ఈ క్రింది సమస్యలను తప్పకుండా పరిష్కరించాలని.. గెలిచిన తర్వాత ఈ సమస్యలను విస్మరించవద్దని సింగరేణి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలు ఇక్కడ మీ ముందు ఉంచుతున్నాం.

- సింగరేణి గ్రామపంచాయతీలో కోతులు మరియు వీధి కుక్కల బెడద నివారణకు ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి.
- సింగరేణి గ్రామంలో ప్రధాన రహదారిపై ఇరువైపులా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి.
- గ్రామపంచాయతీలో ఎటువంటి వివక్ష చూపకుండా ప్రతి వార్డులో సీసీ రోడ్లు,డ్రైనేజీ,వీధిలైట్లు,పారిశుధ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఊరంతా సమానత్వంగా అభివృద్ధి చేపట్టాలి.
- పూర్తిగా గిరిజన ప్రాంతమైన సింగరేణి మండల ప్రజలకు వైద్యసేవలందిస్తున్న కారేపల్లి పి.హెచ్.సి.ని సి.ఎచ్.సి ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు పంచాయతీ పాలకవర్గం కృషి చేయాలి.
- కారేపల్లి ప్రధాన రహదారిపై అలంకారప్రాయంగా ఉన్న సెంట్రల్ లైటింగ్ ను పునరుద్ధరించాలి.
- గ్రామపంచాయతీ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.
- వ్యక్తిగత సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలి.
- వంద సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలి.
- సింగరేణి గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు హద్దులు నిర్మించి కనీస సౌకర్యాలు కల్పించాలి. అలాగే గ్రామ ప్రజల కొరకు ప్రభుత్వ పాఠశాల మైదానంలో గ్రామ ప్రజలు వాకింగ్,జాగింగ్ చేసుకోవడానికి వాకింగ్ ట్రాక్ నిర్మించాలి.
- పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులు,సిబ్బందికి ప్రతినెల 1వ తేదీన తప్పనిసరిగా జీతాలు చెల్లించాలి.

నిజాయితీగా ఓటు అభ్యర్థించండి... నిజాయితీగా పాలన అందించండి.

ఇందుర్తి సురేందర్ రెడ్డి
సామాజిక కార్యకర్త మరియు
సింగరేణి ఉరఫ్ కారేపల్లి ప్రజానీకం
9949942298

సింగరేణి గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న సమస్యలను సర్పంచిగా గెలిచిన తర్వాత పరిష్కరించాలని కోరుతూ మా పంచాయతీ - మా మేనిఫెస్టో ను సింగరేణి గ్రామపంచాయతీకి పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులకు అందజేయనున్నట్లు సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి తెలిపారు. గ్రామపంచాయతీలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన కోతులు, వీధికుక్కల బెడదను నివారించడానికి ప్రతినెల ఎప్పటికప్పుడు డ్రైవ్ నిర్వహించాలని, ఇంకా గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఈసారి సర్పంచిగా ఎన్నికైన వారు తప్పకుండా పరిష్కరించాలని పలు సమస్యలతో కూడిన మేనిఫెస్టోను రూపొందించినట్లు సురేందర్ రెడ్డి తెలిపారు. కాగా గత శాసనసభ ఎన్నికల సందర్భంగా మా ఊరు- మా మేనిఫెస్టో పేరుతో సింగరేణి పుట్టినిల్లు,గ్రామ చరిత్ర గురించి వైరా శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులకు అందించడం జరిగిందని, అలాగే పార్లమెంట్ ఎన్నికలలో మా జంక్షన్-మా మేనిఫెస్టో పేరుతో కారేపల్లి జంక్షన్ పరిధిలోని రైల్వే సమస్యలపై అప్పుడు ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటీ చేసిన అభ్యర్థులకు అందజేయడం జరిగిందని ప్రస్తుతం మా గ్రామ పంచాయతీ మా మేనిఫెస్టో పేరుతో గ్రామంలోని సమస్యలను సర్పంచ్ అభ్యర్థుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని సురేందర్ రెడ్డి పేర్కొన్నారు.

### మేనిఫెస్టో లోని సమస్యలు

సింగరేణి గ్రామపంచాయతీలో కోతులు మరియు వీధి కుక్కల బెడద నివారణకు ఎప్పటికప్పుడు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి. సింగరేణి గ్రామంలో ప్రధాన రహదారిపై ఇరువైపులా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి. గ్రామపంచాయతీలో ఎటువంటి వివక్ష చూపకుండా ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ,వీధిలైట్లు,పారిశుధ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఊరంతా సమానత్వంగా అభివృద్ధి చేపట్టాలి. పూర్తిగా గిరిజన ప్రాంతమైన సింగరేణి మండల ప్రజలకు వైద్యసేవలందిస్తున్న కారేపల్లి పి.హెచ్.సి.ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు పంచాయతీ పాలకవర్గం కృషి చేయాలి. కారేపల్లి ప్రధాన రహదారిపై అలంకారప్రాయంగా ఉన్న సెంట్రల్ లైటింగ్ ను పునరుద్ధరించాలి. గ్రామపంచాయతీ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. వ్యక్తిగత సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలి. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలి. సింగరేణి గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు హద్దులు నిర్మించి కనీస సౌకర్యాలు కల్పించాలి. అలాగే గ్రామ ప్రజల కొరకు ప్రభుత్వ పాఠశాల మైదానంలో గ్రామ ప్రజలు వాకింగ్,జాగింగ్ చేసుకోవడానికి వాకింగ్ ట్రాక్ నిర్మించాలి. పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులు,సిబ్బందికి ప్రతినెల 1వ తేదీన తప్పనిసరిగా జీతాలు చెల్లించాలి.

## నత్తనడకన కొనసాగుతున్న కల్వర్ట్ నిర్మాణ పనులు

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

### పట్టించుకోని అధికారులు



రాజేంద్రనగర్ నేటి శుభోదయ: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉడంగడ్డ పల్లెచెరువు నుంచి మహావీర్ కాలేజీవైపు వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న చెరువు కల్వర్ట్ నిర్మాణ పనులు సుమారు నెలరోజులు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యాడు. ఈ మార్గంలో నిత్యం వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు కల్వర్ట్ దాటి వెళ్లాలంటే ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో మహావీర్ కాలేజీతో పాటు అరోరా, మరో రెండు ఇంజనీరింగ్ కాలేజీల్లో వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆయా కాలేజీల





విద్యార్థులతో పాటు వివిధ కాలనీలు ఉండటం ప్రజలు రాత్రి, పగలనక ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. కల్వర్ట్ నిర్మాణ పనులు నత్త నడకన కొనసాగుతుండటంతో విద్యార్థులు, ప్రజలు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. పనులను శరవేగంగా పూర్తి చేయించాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం... ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కల్వర్ట్ నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ నిర్లక్ష్యం వీడి ఈ కల్వర్ట్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు, ప్రజలు కోరుతున్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు అంతా సిద్ధం

### పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత

### రేపటి పోలింగ్ కు సమాయత్తమవుతున్న అధికారులు

### నుంచి సామాగ్రిని తీసుకుంటున్న సిబ్బంది

### ఆయా గ్రామాలకు చేరుకుంటున్న పోలింగ్ సిబ్బంది మరియు పోలింగ్ సామాగ్రి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 10 : షాద్ నగర్ :స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే ఆయా మండల కేంద్రాల నుంచి పోలింగ్



కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది.షాద్ నగర్ మండల కేంద్రంలోని షాద్ నగర్ మినీ స్టేడియంలో పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు కొత్తూరు,నందిగామ, ఫరూక్ నగర్,కొందుర్గు,జిల్లేడు చౌదరిగుడ,కేశంపేట మండలాల పరిధిలో ప్రత్యేక అధికారులు సంబంధిత ఎన్నికల సిబ్బంది మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఆయా మండలాల్లోని గ్రామాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు ఎన్నికల సమగ్రని ఎన్నికల అధికారుల వద్ద తీసుకుంటున్న దృశ్యం రేపు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు పంచాయతీ పోలింగ్ కొనసాగనుంది ఆ తర్వాత కౌంటింగ్ ప్రారంభం కానుందని అధికారులు తెలియజేశారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన

### మాదారం బ్రదర్స్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 10: కొత్తూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, మాదారం బ్రదర్స్ వారి తల్లి మాదారం పున్నమ్మ అమ్మ వర్ధంతి సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొత్తూరు హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అయ్యప్ప భక్తులతో దేవాలయం సందడి చెంది భక్తి సౌరభాలు వెదజల్లింది. భక్తులకు నరసింహ గౌడ్ అన్నదాన సేవ అందించగా, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్, దాసరి నరసింహ, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారి, కొండ రెడ్డి విష్ణుమూర్తి, గోపి, నరసింహ, వడ్ల విఠల చారి, కిషోర్, పిట్టల శేఖర్ గౌడ్, కరెంట్ బాలు, జావాజీ వంశీ గౌడ్, మాదారం ఉమేష్ చంద్ర గౌడ్, బైండ్ల శ్రీకాంత్, మాదారం కౌశిక్ గౌడ్, పెండ్యాల అరుణ్, చరణ్, జవాజి అర్జునయ్య, మాదారం పరంధాములు గౌడ్, వి శ్రీనివాస్, మాదారం గణేష్ గౌడ్, మాదారం చంద్ర మహేష్ గౌడ్, బంటారం యశ్వంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో అక్రమ కేసులు: డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 10 డిసెంబర్ : కోట్ పల్లి మండలం బార్వాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎర్రోళ్ల జ్యోతి నర్సింలు గారి మరిది మరియు మామ పైన అక్రమంగా కేసు పెట్టడంతో ఈరోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, వారిలో మనోధైర్యాన్ని నింపిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు.ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపులకు పాల్పడుతున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని కుట్రలు, కుతంత్రాలతో కేసులు పెడుతున్నారు.

### ఎవరు ఎన్ని కేసులు పెట్టి జైలుకు పంపిన బెదిరేది లేదు.

గ్రామంలో ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు, మీరు చేస్తున్న మోసాలకు గాను ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండండి, మళ్ళీ వచ్చేది కే సి ఆర్ గారి ప్రభుత్వమే.

## సర్పంచ్ ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసు భారీ భద్రత ఏర్పాట్లు

### ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని

### ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

### శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా నాయకులు సహకరించాలి

### శంషాబాద్ డీసీపీ యం రాజేష్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 10 : కొత్తూరు: మండలంలోని ఈనెల 11న (గురువారం ) జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటుకు బుధవారం కొత్తూరు సీఐ నరసయ్య ఆధ్వర్యంలో కొత్తూరు మున్సిపల్ కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ డీసీపీ యం రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోలింగ్ కేంద్రాలవద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలోని మొత్తం 12 పంచాయతీల్లో ని పోలింగ్ కేంద్రాలవద్ద 3సిఐలు, 5గురు ఎస్ఐలు, సిబ్బంది మొత్తం 180 మందితో భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు సిఐ నర్సయ్య తెలిపారు. ఓటర్లు ధైర్యంగా తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పోలిక్ కేంద్రాల వద్ద ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే సహించేది లేదని, నాయకులందరూ పోలీసులకు సహకరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గంగారాం, సిఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

### గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విరివిగా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామంలో రూ. 86.6 లక్షల ఖర్చుతో నిర్మించిన సచివాలయం, అంగన్వాడి భవనం, సిసి రోడ్లను, రూ.2.05 కోట్లతో చేపట్టిన విద్యుత్ లైన్ ల మార్పిడి, సీసీ డ్రైన్ల నిర్మాణము తదితర పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.2.92కోట్ల ఖర్చుతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెంకట్రావు బుధవారం రాత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగాగ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి తొలివిడత లో రూ. 2,122 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రామాల్లోఅంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేయడంతో పాటు సిసి డ్రైన్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా



వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బొమ్ములూరు గ్రామ సర్పంచ్ కాటూరి విజయభాస్కర్, కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొల్లి వెంకట సత్యనారాయణ (నాని), జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టిడిపి నాయకులు ముల్పూరి సాయి కళ్యాణి, చిరుమామిళ్ల సూర్యం, వేములపల్లి శ్రీనివాసరావు, చింతల వెంకట శివ అప్పారావు, వేగిరెడ్డి పాపారావు, వేగే కృష్ణారావు, కొల్లి చందు, చిన్నాల చిన్న, గండేపూడి నితీష్, కొమ్మారెడ్డి రాజేష్, ఆరుమళ్ళ వెంకట కృష్ణారెడ్డి, బోడపాటి రవి, బేతాళ ప్రమీలరాణి తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620